ఈఎన్‌సీ కమాండ్ ఆఫీసర్‌గా అలోక్ ఆనంద్



విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): తూర్పు నౌకాదళం కమాండ్ అధికారిగా రియర్ అడ్మిరల్ అలోక్ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. నేవిగేషన్, డైరెక్షన్‌లో నైపుణ్యం కలిగిన ఆయన 1993 జూలైలో నేవీలో చేరారు. ల్యాండింగ్ షిప్ ఐఎన్ఎస్ ఘోర్పాడ్, ఫ్రిగేట్ ఐఎన్ఎస్ సాత్పుర ఆపరేషన్లలో సేవలు అందించారు. నేవల్ హెడ్ క్వార్టర్‌లో సిబ్బంది నియామకం, విధానాలు, ప్రణాళికల తయారీ, కమొడోర్ ఆపరేషన్లలో కీలకంగా వ్యవహరించారు. యెమెన్‌లో ఆపరేషన్ రాహత్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు ప్రతిష్ఠాత్మకమైన యుద్ధ్ సేవా మెడల్ అందుకున్నారు.

బస్సుల్లో బాణసంచా రవాణా నిషేధం

- ప్రత్యేక స్క్వాడ్‌ల ద్వారా కాంప్లెక్సులు, బస్సుల్లో తనిఖీలు
- ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి. అప్పలనాయుడు

ద్వారకా బస్‌స్టేషన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సుల్లో బాణసంచా రవాణాను నిషేధిస్తూ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు అన్ని డిపోల మేనేజర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. బాణసంచా, ఇతర పేలుడు పదార్థాలు, మండే గుణమున్న వస్తువులను బస్సుల్లోకి తీసుకురాకూడదన్నారు. స్త్రీశక్తి పథకంతో బస్సుల్లో కిక్కిరిసి మహిళలు ప్రయాణిస్తున్నారని, ఈ నేపథ్యంలో బాణసంచా తీసుకువెళ్లడం ఎంతో ప్రమాదకరమన్నారు. ఇందుకోసం ప్రత్యేక స్క్వాడ్‌లను ఏర్పాటుచేసి ఆర్టీసీ కాంప్లెక్సులు, బస్సుల్లో తనిఖీలు చేయాలని సూచించారు. బాణసంచాతో ప్రయాణించడం వల్ల కలిగే అనర్థాలపై ప్రయాణికులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే పెట్రోల్, డీజిల్ బాటిల్స్/గ్యాస్ సిలిండర్లు వంటి వాటిని బస్సుల్లో రవాణా చేయరాదని స్పష్టం చేశారు. పార్శిల్ బుకింగ్‌లో కూడా బాణసం చాను నిషేధించాలని లాజిస్టిక్స్ విభాగం అధికారులను ఆర్ఎం అప్పలనాయుడు ఆదేశించారు.

2 నెలల్లో 70 వేల సూర్యఘర్ యూనిట్లు

- అసెంబ్లీ నియోజకవర్గానికి పదేసి వేలు లక్ష్యం
- కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):



జిల్లాలో వచ్చే రెండు నెలల్లో విస్తృత ప్రచారం నిర్వహించి పీఎం సూర్యఘర్ పథకం కింద 70 వేల యూనిట్లు అమర్చాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సూచించారు. కలెక్టరేట్‌లో పీఎం సూర్యఘర్ పథకంపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో పది వేల యూనిట్లు ... మిగతా 9వ పేజీలో

శతాబ్ది ఉత్సవాలకు నిధుల కొరత!

ముందు చూపు లేని ఏయూ పాలకులు


- ప్రభుత్వానికి అసలు ప్రతిపాదనలు పంపలేదని సమాచారం
- అనుబంధ కాలేజీలు ముందుకు వచ్చినా ససేమిరా అన్న వర్సిటీ పెద్దలు
- వేడుకలు ప్రారంభమై ఆరు నెలలు దాటుతున్నా ఎక్కడా కనిపించని సందడి
- సెమినార్లు, కాన్ఫరెన్స్‌ల నిర్వహణ బిల్లులు కూడా చెల్లించని వైనం



విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):

ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలకు నిధుల కొరత ఏర్పడింది. వాస్తవానికి పాలకులు ముందుగానే నిధులను సమీకరించుకోవాలి. అందుకు విరుద్ధంగా వేడుకలు ప్రారంభమై ఆరు నెలలు దాటుతున్నా ఇప్పటివరకూ నిధులను సిద్ధం చేసుకోకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పాటై వచ్చే ఏడాది ఏప్రిల్ 26వ తేదీ నాటికి వందేళ్లు అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఏప్రిల్ 26 నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 26 వరకు ఏడాదిపాటు ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు వివిధ విభాగాల్లో సెమినార్లు, కాన్ఫరెన్స్‌లు, అకడమిక్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు కొన్ని నెలల కిందట షెడ్యూల్ విడుదల చేశారు. అయితే, ఆయా కార్యక్రమాలు నిర్వహించాలంటే నిధులు కావాలి. ఇందుకోసం ప్రభుత్వం నుంచి కొంత మొత్తాన్ని పొందేందుకు విశ్వవిద్యాలయం అధికారులు యత్నించాలి. రాష్ట్రంలో వందేళ్లు పూర్తి చేసుకుంటున్న ఏకైక విశ్వవిద్యాలయం ఏయూ. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి నిధులను తీసుకువస్తే వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు అవకాశం ఉండేది. అయితే, ఇప్పటివరకూ ప్రభుత్వం నుంచి రూపాయి కూడా వర్సిటీ అధికారులు తెచ్చుకోలేకపోయారు. అసలు శతాబ్ది వేడుకలకు నిధులు కావాలన్న ప్రతిపాదనలు వెళ్లాయో.? లేదో.? కూడా ... మిగతా 9వ పేజీలో



అదుపుతప్పిన లారీ

- కొబ్బరి బొండాల దుకాణంలోకి దూసుకువెళ్లడంతో మహిళ మృతి
- ఐదేళ్ల బాలుడికి తీవ్ర గాయాలు





దూసుకెళ్లిన లారీ. (ఇన్‌సెట్‌లో) మృతురాలు వియ్యపు అప్పయ్యమ్మ (ఫైల్)

గాజువాక, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గాజువాక నుంచి పెదగంట్యాడ వైపు వెళుతున్న భారీ ఇసుక లారీ ఒకటి శనివారం ఉదయం వినాయకనగర్ వుడా కాలనీ రోడ్డులో అదుపుతప్పి కొబ్బరి బొండాల దుకాణంలోకి దూసుకుపోవడంతో ఒక మహిళ మృతిచెందగా, ఆమె మనుమడు తీవ్రంగా గాయపడ్డాడు. న్యూపోర్టు పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వియ్యపువాని పాలెంలో వియ్యపు అప్పయ్యమ్మ (55) తన కుమార్తెతో నివాసం ఉంటుంది. ఇంటి సమీపంలో కొబ్బరి బొండాల దుకాణం నిర్వహిస్తోంది. శనివారం తన మనుమడు సాకేత్ (5)ను తీసుకుని దుకాణం వద్దకు వచ్చింది. అదే సమయంలో ఇసుక లారీ దూసుకురావడంతో అప్పయ్యమ్మ మృతిచెందగా, సాకేత్ గాయపడ్డాడు. లారీ డ్రైవర్ బాలగోవింద్ నిద్రమత్తులో వాహనం నడపడం వల్లనే ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన తరువాత అక్కడ నుంచి పరారై న్యూపోర్టు పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. ప్రమాద స్థలికి స్థానికులు భారీగా చేరుకున్నారు. మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగే వరకు మృతదేహాన్ని తరలించేందుకు వీలు లేదని ఆందోళనకు దిగారు. లారీ యజమానితో చర్చించి న్యాయం చేస్తామని పోలీసులు మృతురాలి కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. న్యూపోర్టు ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెవెన్యూ వివాదంపై ప్రభుత్వం ఆగ్రహం

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇద్దరు ఉన్నతాధికారుల మధ్య వివాదం తలెత్తడంపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీశంకర్‌పై విశాఖ ఆర్డీవో పి.శ్రీలేఖ రెండు రోజుల క్రితం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో రెవెన్యూ శాఖలో నెలకొన్న విభేదాలపై మీడియాలో కథనాలు వచ్చాయి. దీనిపై ప్రభుత్వ పెద్దలు అసహనం వ్యక్తం చేశారని సమాచారం. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుకానున్న నేపథ్యంలో నగరం పేరు అంతర్జాతీయంగా మార్మోగుతుంది. ఇటువంటి సమయంలో రెవెన్యూ శాఖలో ఇద్దరు అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ప్రభుత్వం అసంతృప్తితో ఉందని చెబుతున్నారు. వివాదానికి తెరదించాలని రెవెన్యూ ఉన్నతాధికారులను ఆదేశించారు.

22 నుంచి ఎమ్మెల్యే పంచకర్ల 'పల్లెబాట'


సమవేశంలో పల్గోన్న కార్యకర్తలు

పెందుర్తి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు 'పల్లె బాట' పట్టనున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రోజుకు రెండు గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మమేకమవుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజా స్పందన, అర్జీలు స్వీకరించి, అక్కడికక్కడే వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. ఈ క్రమంలో 22న పరవాడ మండలంలో పల్లె బాట కార్యక్రమానికి పంచకర్ల శ్రీకారం చుట్టనున్నారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్యే పర్యటన షెడ్యూల్‌పై సూజాతనరగర్‌లోని క్యాంపు కార్యాలయంలో కూటమి నేతలు హాజరై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లెబాట విజవంతం చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.



'మాజీ మంత్రి అమర్‌నాథ్‌పై వ్యక్తిగత విమర్శలు సరికాదు'

సబ్బవరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) :మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై టీడీపీ పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని వైసీపీ సీనియర్ నాయకుడు గండి రవికుమార్ అన్నారు. మొగలిపురంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రిపై బాబ్జీ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. మండల రైతాంగం యూరియా దొరక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

మెట్ల పైనుంచి జారిపడి ఒకరి మృతి

పరవాడ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఇంటి మెట్లు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ కాలు జారడంతో కింద పడి ఒకరు మృతి చెందారు. దీనికి సంబంధించి పరవాడ సీఐ ఆర్. మల్లికార్జునరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బిహార్ రాష్ట్రానికి చెందిన రాజ్‌కుమార్ కామత్(42) స్థానిక ఇండస్ట్రీయల్ పార్కులోని ఒక స్టీల్ పరిశ్రమలో వర్కుషాపు ఇన్‌చార్జిగా పనిచేస్తున్నాడు. తన స్నేహితులతో కలిసి గొర్లివానిపాలెం పంచాయతీ పరిధి గౌతలచ్చన్ననగర్‌లోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం విధులకు వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు. ఈ క్రమంలో రాజ్‌కుమార్ కామత్ మద్యం సేవించి తాము ఉంటున్న మొదటి అంతస్థుకు వెళుతుండగా ప్రమాదవశాత్తూ కాలు జారి వెనుకకు పడిపోవడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. తోటి స్నేహితులు శుక్రవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో ప్రమాదాన్ని గమనించారు.



హైమాస్ట్ విద్యుత్ దీపాలు ప్రారంభం

వేపగుంట, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 93వ వార్డులో కార్పొరేషన్ నిధులతో ఏర్పాటు చేసిన రెండు హైమాస్ట్ దీపాలను కార్పొరేటర్ రాపర్తికన్నా శనివారం ప్రారంభించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ జన సంచారం ఎక్కువగా ఉన్న దుర్గానగర్ గుడి, ప్రహ్లాదపురం పార్కు దగ్గర వీటిని ఏర్పాటు చేశామని తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎస్.ఎ.డి.జంక్షన్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 90వ వార్డులో ఎస్‌సీ కాలనీలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోర్ నిర్మాణ పనులను కార్పొరేటర్ బొమ్మిడి రమణ శనివారం ప్రారంభించారు. అనంతరం సీతారామరాజు నగర్‌లో ఏడాకుల చెట్ల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని కాలనీ వాసులు తెలియజేశారు. ఆయన వెంటనే స్పందించి ఆర్టికల్చర్ అధికారులకు తెలియజేయడంతో చెట్లను తొలగించేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీఈ వీరయ్య, ఏఈ సతీశ్, గోవింద్, కిశోర్, బొత్సరావు కాలనీ వాసులు పాల్గొన్నారు.

డీఆర్‌సీ ట్రస్టు రూ.50వేలు ఆర్థిక సాయం

పెందుర్తి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): స్థానిక సాయి హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వహిస్తున్న ప్రజాసేవలు, మహాప్రస్థానం, అంబులెన్స్ ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలకు డీఆర్‌సీ ట్రస్టు అధినేత దాడి రమణ చిట్టి రూ. 50 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ అధినేత దాడి శ్రీనుకు శనివారం ఈ నగదును దాడి ఉమామహేశ్వరావు అందజేశారు.







బ్యాడ్మింటన్‌లో వాడచీపురుపల్లి విద్యార్థి సత్తా

పరవాడ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల తమిళనాడు రాష్ట్రం దిండగల్‌నగర్‌లో నిర్వహించిన 44వ సబ్ జూనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీల్లో వాడచీపురుపల్లి హైస్కూల్ విద్యార్థి పెదపూడి గంగాధర్ సత్తా చాటాడు. ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లాకు పేరుప్రఖ్యాతులు తీసుకు వచ్చాడని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సీహెచ్.వెంకటరావు, ఎస్.సన్యాసిరావు తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సదరు విద్యార్థిని హెచ్‌ఎం ఎస్.శ్రీనివాసరావు, తదితర అధ్యాపకులు అభినందించారు.

















రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్

» ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ

అక్కయ్యపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ తెలిపారు. స్థానిక మౌలానా అబుల్ కలాం ఆజాద్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ మంత్రి మహ్మద్ ఫరూక్ ఆదేశాల మేరకు ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ముతవల్లీలు, నిర్వహణ కమిటీల కోసం వక్ఫ్ రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. వక్ఫ్ రికార్డులు, ఆస్తులు, ఆదాయం నిర్వహణలో పారదర్శకతను పెంచి, మిగిలిన ఆదాయాన్ని ముస్లిం సమాజ సంక్షేమానికి ఎలా ఉపయోగించాలో మార్గనిర్దేశం చేశామన్నారు. ముతవల్లీలు ఆస్తులను ఎలా భద్రపరచాలి? ఆదాయాన్ని ఎలా ఖర్చు చేయాలి? నిధులను ఎలా నిర్వహించాలనే దానిపై అవగాహన కల్పించామన్నారు. ఆన్‌లైన్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తుల సమాచారాన్ని అప్‌లోడ్ చేసే సమయంలో జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సహాయం తీసుకోవాలని ముతవల్లీలు, నిర్వహణ కమిటీలను ఆదేశించామన్నారు. విశాఖపట్నంలోని దర్గా హజరత్ ఇషాక్ అలీ మదీనా సమీపంలో ఉన్న భవనంలో శిక్షణ పొందిన వారికి మిషన్, సర్టిఫికెట్ ఇచ్చి గౌరవంగా బతికేందుకు సహకరించడం ఈ పథకం లక్ష్యమనారు. సమావేశంలో డాక్టర్ రఫియా, ముక్రం, ముజేబి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి సత్యపద్మ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న షేక్ మహ్మద్ అలీ

నవంబరులో ఏపీ హ్యాకథాన్

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సృజనాత్మక ఆవిష్కరణలను రూపొందించే స్టార్టప్ సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించే హ్యాక్ ఏపీ హ్యాకథాన్ కార్యక్రమాన్ని నవంబరు నెలలో విశాఖ వేదికగా నిర్వహిస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం ఇందుకు సంబంధించిన పోస్టరును ఆయన ఆవిష్కరించారు. సీవోఈఈటీ, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. విద్యుత్ రంగానికి సంబంధించిన వాస్తవ సమస్యలకు వినూత్న సాంకేతిక పరిష్కారాలు చూపగల స్టార్టప్ సంస్థలు ఇందులో పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరక్టర్లు డి.చంద్రం, టీవీ సూర్యప్రకాశ్, టి.వనజ, సీజీఎం డి.సుమన్ కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

2 నెలల్లో 70 వేల సూర్యఘర్ యూనిట్లు

... 7వ పేజీ తరువాయి

లక్ష్యం చేరుకోవాలన్నారు. విద్యుత్, గ్రామ సచివాలయాల కార్యదర్శులు ఈ పథకం ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పథకం, వ్యయం, ప్రభుత్వ రాయితీ, తగ్గనున్న విద్యుత్ బిల్లుల వంటి అంశాలను వివరించాలన్నారు. దీనికి సహకరించే గ్రామ, వార్డు కార్యదర్శులకు వెండర్ల ద్వారా ఇన్సెంటివ్‌లు అందిస్తామన్నారు. ఈపీడీసీఎల్ విశాఖ సర్కిల్ ఎస్ఈ శ్యాంబాబు మాట్లాడుతూ, కిలోవాట్‌కు రూ.65 వేలు ఖర్చు అవుతుందని, రూ.30 వేలు రాయితీ లభిస్తుందని, 150 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇంటిపైన గానీ, ఖాళీ స్థలంలో గానీ 10/10 అడుగుల స్థలం సరిపోతుందన్నారు. ఒక్కసారి పెట్టుబడి పెడితే 20 ఏళ్ల వరకూ విద్యుత్ భారం ఉండదన్నారు. జేసీ మయూర్‌అశోక్, జెడ్పీ సీఈఓ నారాయణమూర్తి, జడ్జీలు, తదితరులు పాల్గొన్నారు.





నవంబరులో సర్దార్ పటేల్ వంతెన ప్రారంభం

» 70 ఏళ్ల పాటు ఈ వంతెనకు ఎటువంటి ఇబ్బంది ఉండదు

» వంతెన పనులను పరిశీలించిన గణబాబు

మల్కాపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): డాక్‌యార్డు సమీపంలో దాదాపు నిర్మాణం పూర్తయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ వంతెనను రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వంతెనను పూర్తిగా పరిశీలించారు. నవంబరు మొదటి వారంలో ఈ వంతెనను ప్రారంభించనున్నామన్నారు. వంతెన నిర్మాణానికి పోర్టు యాజమాన్యం రూ.30 కోట్లు ఖర్చు చేసిందని, దాదాపు 70 ఏళ్ల పాటు ఈ వంతెనకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ వంతెనను పూర్తిగా ఆధునిక పద్ధతుల్లో నిర్మించారని, దీనిపై అన్ని రకాల వాహనాలు ప్రయాణాలు సాగించవచ్చని వెల్లడించారు.

నవంబరులో అంతర్జాతీయ సమ్మిట్

నవంబర్‌లో విశాఖలో అంతర్జాతీయ సమ్మిట్ జరగనున్నదని, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో విశాఖ నగరాన్ని ప్రపంచ పటంలో ఉన్నతంగా చూపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పర్యాటక, పారిశ్రామిక, ఐటీ రంగాలను నగరంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు. పోర్టు అధికారులు, డాక్‌యార్డు టీఎన్‌టీయూసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


వంతెనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు



శతాబ్ది ఉత్సవాలకు నిధుల కొరత!

... 7వ పేజీ తరువాయి

తెలియడం లేదని పలువురు అధికారులు పేర్కొంటున్నారు. సాధారణంగా శతాబ్ది వేడుకలకు నిర్వహణ ఇంత బడ్జెట్ కావాలన్న ప్రతిపాదనలు పెట్టి ఉంటే ఆ మేరకు ప్రభుత్వ వర్గాలు విడుదల చేస్తాయి. కానీ, అధికారుల నుంచి ప్రతిపాదనలు లేకపోవడంతోనే ప్రభుత్వం కూడా పట్టనట్టు ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

అనుబంధ కాలేజీలు ముందుకు వచ్చినా...


ఏయూ పరిధిలో సుమారు 200 వరకు డిగ్రీ, మరో 60 బీఈడీ, మరో 50 వరకు లా కాలేజీలు ఉన్నాయి. ఆయా కాలేజీల్లో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుండడంతో అనుబంధ కాలేజీలకు చెందిన ప్రతినిధులు కొద్దిరోజులు కిందట వర్సిటీ ఉన్నతాధికారులను కలిశారు. తమ వంతుగా వేడుకలకు అవసరమైన నిధులను అందిస్తామని ముందుకువచ్చారు. అయితే, వర్సిటీ ఉన్నతాధికారులు అందుకు ససేమిరా అనడంతో వారంతా ఆశ్చర్యపోయారు. సాధారణంగా దాతలు, పూర్వ విద్యార్థులు, అనుబంధ కాలేజీల నుంచి నిధులను సమీకరించి పెద్దఎత్తున ఉత్సవాలను నిర్వహించాలని ఎవరైనా భావిస్తారు. అందుకు విరుద్ధంగా అనుబంధ కాలేజీలకు చెందిన ప్రతినిధులు ముందుకు వచ్చి సహకారాన్ని అందిస్తామని చెప్పినా..అధికారులు కాదనడంతో ఏమీ చేయలేక వారంతా వెనుతిరిగారు.

మౌన ముద్రలో ఏఏఏ

ఏయూ పూర్వ విద్యార్థి అయిన గ్రంధి మల్లికార్జునరావు నేతృత్వంలోని ఆంధ్ర యూనివర్సిటీ అలూమ్ని అసోసియేషన్ (ఏఏఏ) గత కొన్నాళ్లుగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించింది. శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏఏఏ తొలుత భారీ ప్రణాళికలను వేసింది. దేశ, విదేశాలకు చెందిన పూర్వ విద్యార్థుల నుంచి భారీగా నిధులు సమీకరించాలని యోచించింది. అవసరమైతే శతాబ్ది వేడుకలకు గుర్తుగా ఏదైనా నిర్మాణం చేపట్టాలని భావించింది. అయితే, వర్సిటీ అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో మిన్నకున్నట్టు తెలిసింది.

ఇప్పుడెలా మరి..

శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వర్సిటీలోని అనేక విభాగాల్లో సెమినార్లు, కాన్ఫరెన్స్‌లు, ఇతర కార్యక్రమాలను నిర్వహించారు. ఒక్కో కాన్ఫరెన్స్ నిర్వహణకు కనీసం రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ప్రాథమికంగా సదరు విభాగాధిపతులు తమకు ఉన్న పరిచయాల అవసరమైనవి సమకూర్చుకున్నారు. నిర్వహణకు అయిన ఖర్చులు ఇవ్వడం లేదంటూ పలువురు విభాగాధిపతులు వాపోతున్నారు. ఇకపోతే, వేడుకల్లో భాగంగా భారీఎత్తున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు వర్సిటీ అధికారులు శ్రీకారం చుట్టారు. అయితే, నిధులు లేకపోవడంతో ఏం చేయాలో తెలియక నిర్వహణ బాధ్యత తీసుకున్నవారు తలలు పట్టుకున్నట్టు తెలిసింది. ఇప్పటికైనా ఏయూ అధికారులు శతాబ్ది వేడుకల నిర్వహణ, ఖర్చులపై దృష్టిసారించి నిధుల సమీకరించుకోవడంపై దృష్టిసారిస్తే బాగుంటుందని సీనియర్ ప్రొఫెసర్లు సూచిస్తున్నారు. ఇప్పటికే ఆరు నెలలు పూర్తయిందని, మిగిలిన ఆరు నెలలైనా వేడుకలు గ్రాండ్‌గా నిర్వహించేలా చూడాలని పూర్వ విద్యార్థులు, విద్యార్థులు కోరుతున్నారు.





విద్యార్థుల ప్రాంక్ పైత్యం

భవనం పై నుంచి దూకేస్తున్నట్టు భయపెట్టిన వైనం

మద్దిలపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : యువతపై సోషల్ మీడియా మానియా ఎలా ఉంటుందో తెలియజేసే ఉదంతం ఒకటి నగరంలో శనివారం చోటు చేసుకొంది. యువత రీల్స్, ప్రాంక్ మోజులో పరిస్థితులను గమనించకుండా, పరిణామాలను అంచనా వేయకుండా చేసిన ఓ విన్యాసం అక్కడి వారికి దడ పట్టించింది. చివరకు 'ఇదంతా ఒత్తిదే' అంటూ ఆకతాయి కుర్రకారు చెప్పినా అక్కడి వారు చాలా సేపటి వరకూ నమ్మలేని పరిస్థితి నెలకొంది. వివరాలిలా ఉన్నాయి. మద్దిలపాలెంలోని చైతన్యనగర్ అరవై అడుగుల రోడ్డులో నిర్వహిస్తున్న భీష్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, సైన్స్ కళాశాల అయిదంతస్తుల భవనంపై ఇద్దరు విద్యార్థులు కిందకు దూకే ప్రయత్నం చేశారు. ఆత్మ హత్య చేసుకుంటామంటూ భయపెట్టారు. వారిద్దరినీ చూసిన అక్కడి వారు 'దూకొద్దు దూకొద్దు..' అంటూ కింద నుంచి అరవడం మొదలుపెట్టారు. ఫ్యాకల్టీ, విద్యార్థులు పెద్ద ఎత్తున గుమిగూడి వీడియోలు తీస్తూ ఒకటే హల్‌చల్ చేశారు. అంతలోనే మరో ఇద్దరు విద్యార్థులు నాలుగో అంతస్థుకు చేరుకొని ఐదో అంతస్థు పై నుంచి దూకెస్తామంటూ బెదిరిస్తున్న విద్యార్థులను రక్షిస్తున్నట్టు కలరింగ్ ఇచ్చారు. పై నుంచి దూకేస్తామని అరుస్తున్న యువకులు.. కింద నుంచి 'వద్దు వద్దూ..'అంటూ అరుస్తూ ఫోన్లలో వీడియోలు తీస్తున్న విద్యార్థులతో ఆ ప్రాంతమంతా హడలిపోయింది. కొద్ది క్షణాలు అక్కడ ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కాలేదు. స్థానికులు, అటుగా వెళుతున్న వారంతా పనులు మానుకొని నిల్చొని ఏం జరుగుతుందోనని భయాందోళనలకు గురయ్యారు. అంతలో పైన ఉన్న విద్యార్థులు క్రాకర్స్ కాల్చి 'వెల్కమ్ ఫ్రెషర్స్..' అంటూ కిందకు రంగుల పేపర్లు పేల్చారు. ఇదంతా భీష్మ ఇనిస్టిట్యూట్ విద్యార్థుల ప్రాంక్ పైత్యమని తెలిసిన స్థానికులు, ప్రయాణికులు తిట్టిపోశారు. ఆత్మహత్య పేరుతో ప్రాంక్‌లేంటని మండిపడ్డారు. విద్యార్థులకు మంచి చెప్పాల్సిన ఫ్యాకల్టీ సైతం సెల్‌ఫోన్లలతో వీడియోలు తీసి హడవుడి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. పొరపాటున విద్యార్థులు పడిపోతే తల్లిదండ్రుల కడుపుకోత ఎవరు తీర్చుతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి ప్రాణాంతక, ఆకతాయి చర్యలకు పాల్పడకుండా ఇనిస్టిట్యూట్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


భవనం పైనుంచి దూకేస్తామంటూ భయపెడుతున్న విద్యార్థులు




విశాఖ-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దీపావళి రద్దీని దృష్టిలో పెట్టుకుని విశాఖ-చర్లపల్లి మధ్య ఒక ట్రిప్ (రానుపోను) ప్రత్యేక రైలు ప్రవేశపెడుతున్నట్టు అధికారులు తెలిపారు. 08541 నంబర్ గల రైలు ఈ నెల 21న సాయంత్రం 5.30కు విశాఖలో బయలుదేరి మర్నాడు ఉదయం 8 గంటలకు చర్లపల్లి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08542 నంబర్ గల రైలు 22న మధ్యాహ్నం 3.30కు చర్లపల్లిలో బయలుదేరి మర్నాడు ఉదయం 7కు విశాఖ చేరుతుంది. వీటికి 4 జనరల్ సెకండ్ క్లాసు, 11 స్లీపర్, 3 థర్డ్ ఏసీ, 2 సెకండ్ క్లాసు కమ్ లగేజి కమ్ సిట్టింగ్ కోచ్‌లు ఉంటాయి.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సీతంపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సైబర్‌నేరాల ఉచ్చులో పడకుండా అవగాహన పెంచుకుని, తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి విద్యార్థులకు సూచించారు. ద్వారకానగర్‌లోని ఓ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై శనివారం అవగాహన కల్పించారు. యువత ఆన్‌లైన్ గేమ్‌లు, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలన్నారు. క్రైమ్ సీఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.







ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో జీఎస్టీపై అవగాహన

కూర్మన్నపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ జీఎస్టీ 2.0తో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు, రైతులు, వ్యాపారులందరికీ లబ్ధి చేకూరుతుందని ఏపీఈపీడీసీఎల్ డీఈఈలు అడబాల పార్థసారథి, రామకృష్ణ, జడ్పీ బీఆర్ఎస్ శేషాద్రిలు పేర్కొన్నారు. ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో 70వ వార్డు పరిధి ఎల్వీనగర్‌లో శనివారం సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా పలు మహిళా సంఘాల మహిళలకు, ప్రజలకు జీఎస్టీపై అవగాహన కల్పించడంతో పాటు కరపత్రాలను పంపిణీ చేశారు. జీఎస్టీ శ్లాబులను 4 నుంచి 2కు తగ్గించడం శుభ పరిణామమన్నారు.

'సూర్య ఘర్'లో ప్రజలు చేరాలి

అనంతరం విద్యుత్ బిల్లులను తగ్గించుకునేందుకు అందరూ విధిగా ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకంలో చేరి సోలార్ రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఈపీడీసీఎల్ డీఈఈలు కోరారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను అవగాహన కల్పించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు విద్యుత్ బిల్లులను తగ్గించడమే కాకుండా, ఇంధన రంగంలో భారత్ స్వావలంబన దిశగా పయనించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు చట్టి గోపి, కార్యదర్శి కేవీఎస్ శంకరరావు, ఈపీడీసీఎల్ ఏఈలు జ్యోతి, వీర్రాజు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను ప్రదర్శిస్తున్న ఈపీడీసీఎల్ డీఈఈలు అడబాల పార్థసారథి, రామకృష్ణ, జోనల్ కమిషనర్ శేషాద్రి, తదితరులు

ఉక్కు నిర్వాసితులకు ఇంటక్ మద్దతు

ఉక్కుటౌన్‌షిప్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): స్టీల్ ప్లాంటులో నిర్వాసిత కాంట్రాక్టు కార్మికుల తొలగింపునకు నిరసనగా చేపడుతున్న ఆందోళనకు ఇంటక్ మద్దతు ఇస్తుందని యూనియన్ ప్లాంట్ చీఫ్ ప్యాట్రన్ మంత్రి రాజశేఖర్ పేర్కొన్నారు. యూనియన్ కార్యాలయంలో నిర్వాసిత నాయకులతో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాంటులో ఏ ఒక్క కార్మికుడుని తొలగించరాదని, ఇప్పటికే తొలగించిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ టెస్ట్‌ల పేరుతో ఇబ్బందులు పెడితే సహించేది లేదని హెచ్చరించారు. నిర్వాసితులకు ఉపాధి కల్పించాల్సిందిపోయి ఉన్న కార్మికులను తొలగించడం సమంజసం కాదన్నారు. సమావేశంలో నాయకులు భాస్కర్, వంశీ, అప్పారావు, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ఉక్కు కర్మాగారంలో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు కోరారు. టౌన్‌షిప్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల తొలగింపు ప్రక్రియను యాజమాన్యం కొనసాగిస్తుందని, దీనిని ఆపాలన్నారు. ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఇప్పుడు తొలగించడం భావ్యం కాదని, దీంతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



శివాలయానికి రూ.5,01,116 విరాళం

ఆటోనగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 87వ వార్డులో నూతనంగా నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న పంచముఖేశ్వర శివాలయానికి సింహాద్రి ప్రాపర్టీస్ ఛైర్మన్ సిగిలిపల్లి రవి, కవిత దంపతులు ఆలయ కమిటీ సభ్యులకు శనివారం రూ.5,01,116 చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, నేటి యువత సన్మార్గంలో నడవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు. కార్యక్రమంలో నాయకులు భరద్వాజ్, తరుణ్, ప్రగడ శ్రీనివాస్, దుగ్గపు దానప్పలు, బొడ్డ సన్యాసిరావు, బొడ్డ గోవింద్, తదితరులు పాల్గొన్నారు.


ఆలయ కమిటీ ప్రతినిధులకు చెక్కు అందజేస్తున్న రవి



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో నాయకులు

అగనంపూడి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని టీడీపీ 85వ వార్డు నాయకుడు ఇల్లపు ప్రసాద్ కోరారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పెదమడక సచివాలయం వద్ద శనివారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతపై జీవీఎంసీ సిబ్బంది స్థానికులకు అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి జీవీఎంసీ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలన్నారు. ఇళ్ల మధ్య చెత్తను పడవేయరాదని, ఇళ్ల ముందు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీతారామావు, కూటమి నాయకులు డొక్కా రమేశ్, గంతకోరు అప్పారావు, బి.సత్యనారాయణ, కోసూరి తాతారావు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అంటురోగాలు దరి చేరవని జీవీఎంసీ అధికారుల ఆదేశాల మేరకు 71వ వార్డు పరిధి శ్రీరామ్‌నగర్, దిబ్బపాలెం సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. చెట్ల కొమ్మలు, పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర పరిశీలకుడు పప్పు రాజారావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అలాగే దువ్వాడ రైల్వే స్టేషన్‌లో పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ స్వచ్ఛ భారత్, కార్యక్రమాన్ని నిర్వహించారు. రైల్వే స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్న లక్ష్యంతో అవగాహన ర్యాలీని చేపట్టారు. అలగే 87వ వార్డు పరిధి తిరుమలనగర్‌లో జరిగిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ కృషి చేయాలని కోరారు. కాలనీలోని పార్కుల్లో చెత్తాచెదారాలను, పిచ్చిమొక్కలను తొలగించడంతో రహదారులను శుభ్రం చేశారు. పలుచోట్ల మొక్కలు నాటారు. కూటమి నాయకులు ఎస్ఎస్ విజయరామరాజు, లక్కరాజు సోంబాబు, తిరుమలనగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.





'అంబుజా సిమెంటు కంపెనీ ఏర్పాటును అడ్డుకుంటాం'

పెదగంట్యాడ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): పెదగంట్యాడ శివారున ఏర్పాటు చేయాలనుకుంటున్న అదానీ అంబుజా సిమెంటు గ్రైండింగ్ యూనిట్‌ను పోరాటాల ద్వారా అడ్డుకుంటామని అదానీ అంబుజా సిమెంటు గ్రైండింగ్ యూనిట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక సీడబ్ల్యూసీలో శనివారం పోరాట కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా సిమెంటు కంపెనీకి వ్యతిరేకంగా ముద్రించిన కరపత్రాలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. అనంతరం పోరాట కమిటీ కన్వీనర్ ఎన్.రామారావు మాట్లాడుతూ కాలుష్యాన్ని వెదజల్లి ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చే సిమెంటు యూనిట్‌ను ఇక్కడ ఏర్పాటు చేయడం సమంజసం కాదన్నారు. ఇక్కడే ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని సదరు యాజమాన్యం భావిస్తే తాము తప్పకుండా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కోరుతుంటే ప్రజల ప్రాణాలను హరించే కంపెనీలను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కె.సత్యనారాయణ, జి.అచ్చిబాబు, కేఎం శ్రీనివాస్, జి.ఆనంద్, నమ్మి రమణ, బొంతు అప్పారావు, డి.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పోరాట కమిటీ నాయకులు



స్కూల్ గేమ్స్ పోటీల్లో హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

అక్కిరెడ్డిపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గాజువాక హైస్కూల్‌లో జరుగుతున్న స్కూల్ గేమ్స్ పోటీల్లో అక్కిరెడ్డిపాలెం హైస్కూల్ విద్యార్థులు ఖోఖో బాలురు, బాలికల విభాగాల్లో విజేతలుగా నిలవడంతో పాటు ఇతర పోటీల్లో కూడా విజేతలుగా నిలిచారని ప్రధానోపాధ్యాయురాలు ఎంఎల్ఎస్ కాంతం ఒక ప్రకటనలో తెలిపారు. వీటితో పాటు వక్తృత్వ పోటీల్లో వి.శివసాయి అదితి ప్రథమ స్థానాన్ని, డ్రాయింగ్‌లో కె.తేజశ్రీ, వ్యాసరచనలో ఎల్.మానస ద్వితీయ స్థానంలో, చెస్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తృతీయ స్థానాన్ని సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు మహ్మద్ ఇస్మాయిల్, రవిచంద్, తదితరులు అభినందించారు.







రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్

ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ



మాట్లాడుతున్న షేక్ మహ్మద్ అలీ

అక్కయ్యపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ తెలిపారు. స్థానిక మౌలానా అబుల్ కలాం ఆజాద్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ మంత్రి మహ్మద్ ఫరూక్ ఆదేశాల మేరకు ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ముతవల్లీలు, నిర్వహణ కమిటీల కోసం వక్ఫ్ రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. వక్ఫ్ రికార్డులు, ఆస్తులు, ఆదాయం నిర్వహణలో పారదర్శకతను పెంచి, మిగిలిన ఆదాయాన్ని ముస్లిం సమాజ సంక్షేమానికి ఎలా ఉపయోగించాలో మార్గనిర్దేశం చేశామన్నారు. ముతవల్లీలు ఆస్తులను ఎలా భద్రపరచాలి? ఆదాయాన్ని ఎలా ఖర్చు చేయాలి? నిధులను ఎలా నిర్వహించాలనే దానిపై అవగాహన కల్పించామన్నారు. ఆన్‌లైన్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తుల సమాచారాన్ని అప్‌లోడ్ చేసే సమయంలో జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సహాయం తీసుకోవాలని ముతవల్లీలు, నిర్వహణ కమిటీలను ఆదేశించామన్నారు. విశాఖపట్నంలోని దర్గా హజరత్ ఇషాక్ అలీ మదీనా సమీపంలో ఉన్న భవనంలో శిక్షణ పొందిన వారికి మిషన్, సర్టిఫికెట్ ఇచ్చి గౌరవంగా బతికేందుకు సహకరించడం ఈ పథకం లక్ష్యమనారు. సమావేశంలో డాక్టర్ రఫియా, ముక్రం, ముజేబి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి సత్యపద్మ పాల్గొన్నారు.

నవంబరులో ఏపీ హ్యాకథాన్

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సృజనాత్మక ఆవిష్కరణలను రూపొందించే స్టార్టప్ సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించే హ్యాక్ ఏపీ హ్యాకథాన్ కార్యక్రమాన్ని నవంబరు నెలలో విశాఖ వేదికగా నిర్వహిస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం ఇందుకు సంబంధించిన పోస్టరును ఆయన ఆవిష్కరించారు. సీపేఈఈటీ, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. విద్యుత్ రంగానికి సంబంధించిన వాస్తవ సమస్యలకు వినూత్న సాంకేతిక పరిష్కారాలు చూపగల స్టార్టప్ సంస్థలు ఇందులో పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరక్టర్లు డి.చంద్రం, టీవీ సూర్యప్రకాశ్, టి.వనజ, సీజీఎం డి.సుమన్ కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

2 నెలల్లో 70 వేల సూర్యఘర్ యూనిట్లు

... 7వ పేజీ తరువాయి

లక్ష్యం చేరుకోవాలన్నారు. విద్యుత్, గ్రామ సచివాలయాల కార్యదర్శులు ఈ పథకం ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పథకం, వ్యయం, ప్రభుత్వ రాయితీ, తగ్గనున్న విద్యుత్ బిల్లుల వంటి అంశాలను వివరించాలన్నారు. దీనికి సహకరించే గ్రామ, వార్డు కార్యదర్శులకు వెండర్ల ద్వారా ఇన్సెంటివ్‌లు అందిస్తామన్నారు. ఈపీడీసీఎల్ విశాఖ సర్కిల్ ఎస్ఈ శ్యాంబాబు మాట్లాడుతూ, కిలోవాట్‌కు రూ.65 వేలు ఖర్చు అవుతుందని, రూ.30 వేలు రాయితీ లభిస్తుందని, 150 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇంటిపైన గానీ, ఖాళీ స్థలంలో గానీ 10/10 అడుగుల స్థలం సరిపోతుందన్నారు. ఒక్కసారి పెట్టుబడి పెడితే 20 ఏళ్ల వరకూ విద్యుత్ భారం ఉండదన్నారు. జేసీ మయూర్‌అశోక్, జెడ్పీ సీఈఓ నారాయణమూర్తి, జడ్పీలు, తదితరులు పాల్గొన్నారు.

నవంబరులో సర్దార్ పటేల్ వంతెన ప్రారంభం

» 70 ఏళ్ల పాటు ఈ వంతెనకు ఎటువంటి ఇబ్బంది ఉండదు

» వంతెన పనులను పరిశీలించిన గణబాబు



వంతెనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

మల్కాపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): డాక్‌యార్డు సమీపంలో దాదాపు నిర్మాణం పూర్తయిన సర్దార్ వల్లబాయ్ పటేల్ వంతెనను రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వంతెనను పూర్తిగా పరిశీలించారు. నవంబరు మొదటి వారంలో ఈ వంతెనను ప్రారంభించనున్నామన్నారు. వంతెన నిర్మాణానికి పోర్టు యాజమాన్యం రూ.30 కోట్లు ఖర్చు చేసిందని, దాదాపు 70 ఏళ్ల పాటు ఈ వంతెనకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ వంతెనను పూర్తిగా ఆధునిక పద్ధతుల్లో నిర్మించారని, దీనిపై అన్ని రకాల వాహనాలు ప్రయాణాలు సాగించవచ్చని వెల్లడించారు.

నవంబరులో అంతర్జాతీయ సమ్మిట్

నవంబర్‌లో విశాఖలో అంతర్జాతీయ సమ్మిట్ జరగనున్నదని, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో విశాఖ నగరాన్ని ప్రపంచ పటంలో ఉన్నతంగా చూపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పర్యాటక, పారిశ్రామిక, ఐటీ రంగాలను నగరంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు. పోర్టు అధికారులు, డాక్‌యార్డు టీఎన్‌టీయూసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శతాబ్ది ఉత్సవాలకు నిధుల కొరత!

... 7వ పేజీ తరువాయి

తెలియడం లేదని పలువురు అధికారులు పేర్కొంటున్నారు. సాధారణంగా శతాబ్ది వేడుకలకు నిర్వహణ ఇంత బడ్జెట్ కావాలన్న ప్రతిపాదనలు పెట్టి ఉంటే ఆ మేరకు ప్రభుత్వ వర్గాలు విడుదల చేస్తాయి. కానీ, అధికారుల నుంచి ప్రతిపాదనలు లేకపోవడంతోనే ప్రభుత్వం కూడా పట్టనట్టు ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

అనుబంధ కాలేజీలు ముందుకు వచ్చినా...

ఏయూ పరిధిలో సుమారు 200 వరకు డిగ్రీ, మరో 60 బీఈడీ, మరో 50 వరకు లా కాలేజీలు ఉన్నాయి. ఆయా కాలేజీల్లో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుండడంతో అనుబంధ కాలేజీలకు చెందిన ప్రతినిధులు కొద్దిరోజులు కిందట వర్సిటీ ఉన్నతాధికారులను కలిశారు. తమ వంతుగా వేడుకలకు అవసరమైన నిధులను అందిస్తామని ముందుకువచ్చారు. అయితే, వర్సిటీ ఉన్నతాధికారులు అందుకు ససేమిరా అనడంతో వారంతా ఆశ్చర్యపోయారు. సాధారణంగా దాతలు, పూర్వ విద్యార్థులు, అనుబంధ కాలేజీల నుంచి నిధులను సమీకరించి పెద్దఎత్తున ఉత్సవాలను నిర్వహించాలని ఎవరైనా భావిస్తారు. అందుకు విరుద్ధంగా అనుబంధ కాలేజీలకు చెందిన ప్రతినిధులు ముందుకు వచ్చి సహకారాన్ని అందిస్తామని చెప్పినా..అధికారులు కాదనడంతో ఏమీ చేయలేక వారంతా వెనుతిరిగారు.

మౌన ముద్రలో ఏఏఏ

ఏయూ పూర్వ విద్యార్థి అయిన గ్రంధి మల్లికార్జున రావు నేతృత్వంలోని ఆంధ్ర యూనివర్సిటీ అలూమ్నీ అసోసియేషన్ (ఏఏఏ) గత కొన్నాళ్లుగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించింది. శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏఏఏ తొలుత భారీ ప్రణాళికలను వేసింది. దేశ, విదేశాలకు చెందిన పూర్వ విద్యార్థుల నుంచి భారీగా నిధులు సమీకరించాలని యోచించింది. అవసరమైతే శతాబ్ది వేడుకలకు గుర్తుగా ఏదైనా నిర్మాణం చేపట్టాలని భావించింది. అయితే, వర్సిటీ అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో మిన్నకున్నట్టు తెలిసింది.

ఇప్పుడెలా మరి..

శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వర్సిటీలోని అనేక విభాగాల్లో సెమినార్లు, కాన్ఫరెన్స్‌లు, ఇతర కార్యక్రమాలను నిర్వహించారు. ఒక్కో కాన్ఫరెన్స్ నిర్వహణకు కనీసం రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ప్రాథమికంగా సదరు విభాగాధిపతులు తమకు ఉన్న పరిచయాల అవసరమైనవి సమకూర్చుకున్నారు. నిర్వహణకు అయిన ఖర్చులు ఇవ్వడం లేదంటూ పలువురు విభాగాధిపతులు వాపోతున్నారు. ఇకపోతే, వేడుకల్లో భాగంగా భారీఎత్తున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు వర్సిటీ అధికారులు శ్రీకారం చుట్టారు. అయితే, నిధులు లేకపోవడంతో ఏం చేయాలో తెలియక నిర్వహణ బాధ్యత తీసుకున్నవారు తలలు పట్టుకున్నట్టు తెలిసింది. ఇప్పటికైనా ఏయూ అధికారులు శతాబ్ది వేడుకల నిర్వహణ, ఖర్చులపై దృష్టిసారించి నిధుల సమీకరించుకోవడంపై దృష్టిసారిస్తే బాగుంటుందని సీనియర్ ప్రొఫెసర్లు సూచిస్తున్నారు. ఇప్పటికే ఆరు నెలలు పూర్తయిందని, మిగిలిన ఆరు నెలలైనా వేడుకలు గ్రాండ్‌గా నిర్వహించేలా చూడాలని పూర్వ విద్యార్థులు, విద్యార్థులు కోరుతున్నారు.

విద్యార్థుల ప్రాంక్ పైత్యం

భవనం పై నుంచి దూకేస్తున్నట్టు భయపెట్టిన వైనం



భవనం పైనుంచి దూకేస్తామంటూ భయపెడుతున్న విద్యార్థులు

మద్దిలపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : యువతపై సోషల్ మీడియా మానియా ఎలా ఉంటుందో తెలియజేసే ఉదంతం ఒకటి నగరంలో శనివారం చోటు చేసుకొంది. యువత రీల్స్, ప్రాంక్ మోజులో పరిస్థితులను గమనించకుండా, పరిణామాలను అంచనా వేయకుండా చేసిన ఓ విన్యాసం అక్కడి వారికి దడ పట్టించింది. చివరకు 'ఇదంతా ఒత్తిదే' అంటూ ఆకతాయి కుర్రకారు చెప్పినా అక్కడి వారు చాలా సేపటి వరకూ నమ్మలేని పరిస్థితి నెలకొంది. వివరాలిలా ఉన్నాయి. మద్దిలపాలెంలోని చైతన్యనగర్ అరవై అడుగుల రోడ్డులో నిర్వహిస్తున్న భీష్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, సైన్స్ కళాశాల అయిదంతస్తుల భవనంపై ఇద్దరు విద్యార్థులు కిందకు దూకే ప్రయత్నంచేశారు. ఆత్మ హత్య చేసుకుంటామంటూ భయపెట్టారు. వారిద్దరినీ చూసిన అక్కడి వారు 'దూకొద్దు దూకొద్దు..' అంటూ కింద నుంచి అరవడం మొదలుపెట్టారు. ఫ్యాకల్టీ, విద్యార్థులు పెద్ద ఎత్తున గుమిగూడి వీడియోలు తీస్తూ ఒకటే హల్‌చల్ చేశారు. అంతలోనే మరో ఇద్దరు విద్యార్థులు నాలుగో అంతస్థుకు చేరుకొని ఐదో అంతస్థు పై నుంచి దూకెస్తామంటూ బెదిరిస్తున్న విద్యార్థులను రక్షిస్తున్నట్టు కలరింగ్ ఇచ్చారు. పై నుంచి దూకేస్తామని అరుస్తున్న యువకులు.. కింద నుంచి 'వద్దు వద్దు..'అంటూ అరుస్తూ ఫోన్లలో వీడియోలు తీస్తున్న విద్యార్థులతో ఆ ప్రాంతమంతా హడలిపోయింది. కొద్ది క్షణాలు అక్కడ ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కాలేదు. స్థానికులు, అటుగా వెళుతున్న వారంతా పనులు మానుకొని నిల్చొని ఏం జరుగుతుందోనని భయాందోళనలకు గురయ్యారు. అంతలో పైన ఉన్న విద్యార్థులు క్రాకర్స్ కాల్చి 'వెల్కమ్ ఫ్రెషర్స్..' అంటూ కిందకు రంగుల పేపర్లు పేల్చారు. ఇదంతా భీష్మ ఇనిస్టిట్యూట్ విద్యార్థుల ప్రాంక్ పైత్యమని తెలిసిన స్థానికులు, ప్రయాణికులు తిట్టిపోశారు. ఆత్మ హత్య పేరుతో ప్రాంక్‌లేంటని మండిపడ్డారు. విద్యార్థులకు మంచి చెప్పాల్సిన ఫ్యాకల్టీ సైతం సెల్‌ఫోన్లలతో వీడియోలు తీసి హడవుడి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. పొరపాటున విద్యార్థులు పడిపోతే తల్లిదండ్రుల కడుపుకోత ఎవరు తీర్చుతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి ప్రాణాంతక, ఆకతాయి చర్యలకు పాల్పడకుండా ఇనిస్టిట్యూట్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విశాఖ-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దీపావళి రద్దీని దృష్టిలో పెట్టుకుని విశాఖ-చర్లపల్లి మధ్య ఒక ట్రిప్ (రానుపోను) ప్రత్యేక రైలు ప్రవేశపెడుతున్నట్టు అధికారులు తెలిపారు. 08541 నంబర్ గల రైలు ఈ నెల 21న సాయంత్రం 5.30కు విశాఖలో బయలుదేరి మర్నాడు ఉదయం 8 గంటలకు చర్లపల్లి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08542 నంబర్ గల రైలు 22న మధ్యాహ్నం 3.30కు చర్లపల్లిలో బయలుదేరి మర్నాడు ఉదయం 7కు విశాఖ చేరుతుంది. వీటికి 4 జనరల్ సెకండ్ క్లాసు, 11 స్లీపర్, 3 థర్డ్ ఏసీ, 2 సెకండ్ క్లాసు కమ్ లగేజి కమ్ సిట్టింగ్ కోచ్‌లు ఉంటాయి.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సీతంపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల ఉచ్చులో పడకుండా అవగాహన పెంచుకుని, తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి విద్యార్థులకు సూచించారు. ద్వారకానగర్‌లోని ఓ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై శనివారం అవగాహన కల్పించారు. యువత ఆన్‌లైన్ గేమ్‌లు, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలన్నారు. క్రైమ్ సీఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

అదానీకి కేటాయించిన భూములను వెనక్కి తీసుకోవాలి : సీపీఎం రాష్ట్ర కార్యదర్శి

ఎండాడ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : అదానీకి కేటాయించిన భూములను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి 8వ వార్డు పరిధిలోని ఐటీ హిల్స్‌లో అదానీ సంస్థకు కేటాయించిన భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అదానీ సెంటర్‌కి గత ప్రభుత్వం 130 ఎకరాలు కేటాయించిందని, అక్కడ ప్రహారీ తప్ప నాలుగేళ్లలో ఏమీ చేయలేదని ఆరోపించారు. యువతకు ఉపాధి, ఉద్యోగాలు ఇస్తామని ఆశ చూపి ఎకరా రూ. 20 కోట్లు నుంచి రూ. 25 కోట్లు ఉండే భూములను ఎకరా కోటి రూపాయలకు కట్టబెట్టడం దారుణమన్నారు. వైసీపీ ప్రభుత్వం మాదిరిగానే కూటమి కూడా కార్పొరేట్ సంస్థలకు తక్కువ ధరలకు భూములను అప్పగిస్తుందన్నారు.





కాలుష్య రహిత దీపావళికి సహకరిద్దాం

జీవీఎంసీ అదనపు కమిషనర్ డీవీ రమణమూర్తి


ఎకో వైజాగ్ పేరుతో ఉన్న గుడ్డ సంచులను ప్రదర్శిస్తున్న జీవీఎంసీ అధికారులు

భీమునిపట్నం, అక్టోబరు 18 (ఆంధ్ర జ్యోతి) : నగరాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డీవీ రమణ మూర్తి కోరారు. కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు శనివారం భీమిలి బీచ్ పార్క్‌లో క్లీన్ ఎయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీపావళిని కాలుష్య రహితంగా, పర్యావరణ హితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ విశాఖ ఎంతో ఆకర్షణీయమైన నగరమని, ఎందరో పర్యాటకులు, సందర్శకులు వస్తుంటారని, వారికి ఆకర్షణీయమైన, ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్‌జీవో నేతృత్వంలో పలు మొక్కలను ప్రజలకు, ప్రభుత్వ వసతి గృహాల అధికారులకు అందించారు. అలాగే శుభ దీపావళి పోస్టర్‌ను ఆవిష్కరించి, ఎకో వైజాగ్ గుడ్డ సంచులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి నరేశ్‌కుమార్,జడ్సీ అయ్యప్పనాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, గ్రీన్ క్లైమేట్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రత్నం, గో ఆధారిత రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యవర్మ పాల్గొన్నారు. కాగా సౌమ్యగిరిపై డ్రోన్ సహకారంతో మిషన్ గ్రీన్ భీమిలి సభ్యులు విత్తన బంతులను జల్లారు. కార్యక్రమాన్ని అదనపు కమిషనరు రమణమూర్తి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మిషన్ గ్రీన్ భీమిలి సభ్యుడు ఆదిత్య, వెంకటేష్, జీవీఎంసీ సీఎంఆర్‌ఓ నరేశ్, ఫోరం ఫర్ బెటర్ భీమిలి అధ్యక్షుడు రాజేటి బసవకృష్ణమూర్తి పాల్గొన్నారు.


వేడుకలను ప్రారంభిస్తున్న సన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశా జాస్తి

'సన్'లో ఘనంగా దీపావళి సంబరాలు

సాగర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : దేశ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేవి తెలుగు పండగలేనని సన్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశాజాస్తి అన్నారు. సన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ మేనేజ్‌మెంట్ స్టడీస్ సాగర్‌నగర్ క్యాంపస్‌లో నిర్వహించిన దీపావళి సంబరాలను శనివారం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దీపావళిని కాలుష్య రహితంగా చేసుకోవాలని కోరారు. అనంతరం సన్ విద్యార్థులు తాము తయారు చేసిన 35 రకాల పిండి వంటకాలను ప్రదర్శించారు. అలాగే సంప్రదాయ దుస్తులతో నృత్యాలు చేశారు. కార్యక్రమంలో సన్ డైరెక్టర్ నిత్య జాస్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా అనంత పద్మనాభుని పవిత్రోత్సవం

పద్మనాభం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభంలోని అనంత పద్మనాభుని పవిత్రోత్సవాలు శనివారం వైభవంగా నిర్వహించారు. దేవస్థానం, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా కుంతీమాధవస్వామి ఆలయ ఆవరణలో ముందుగా విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం అనంతరం కుంతీమాధవస్వామికి, అనంత పద్మనాభునికి అష్ట కలశ స్థాపన నిర్వహించారు. కుంతీమాధవస్వామి మూలవిరాట్టుకు పంచామృతాలతో అభిషేకం చేసి, స్వామికి విశేష అర్చనలు జరిపి నిత్య హోమం చేశారు.అనంతరం ఆలయ అర్చకుడు సీతారామాంజనేయస్వామి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ కొండపై ఉన్న అనంత పద్మనాభుడు, దిగువన ఉన్న కుంతీమాధవస్వామి, లక్ష్మీదేవి మూలవిరాట్టులతో పాటు ఉత్సవ విగ్రహాలకు పవిత్రాలను సమర్పించారు. సాయంత్రం నిత్య హోమం, సామాన్య హోమం, హౌత్ర ప్రశంసనం చేసి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పవిత్రాలంకృతుడైన స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కె. లక్ష్మి, ఎర్నాయుడు దంపతులు, సర్పంచ్ టి. పాప, పద్దు దంపతులు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జి ఎం.అప్పలనాయుడు(అన్నమయ్య), ఎంపీటీసీ మాజీ సభ్యుడు బి. శ్రీను, ఉత్సవ కమిటీ సభ్యులు బుగత రాము, టి. పైడిరాజు, హంస మహేశ్, జి. అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.


పవిత్రాలంకృతుడైన అనంత పద్మనాభుడు

అప్పన్నకు గరుడ సేవ, నిత్య కల్యాణం

సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత సేవల్లో భాగంగా గరుడ సేవ, నిత్య కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయదేవేరులను శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం పాంచరాత్రాగమశాస్త్ర విధానంలో కల్యాణ క్రతువు జరిపారు. అంతకముందు స్వామివారిని రజిత గరుడ వాహనంపై ఉంచి పూజలు చేశారు.



భక్తులతో సింహగిరి కిటకిట


క్యూలో భక్తులు

సింహాచలం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి భక్తులు శనివారం అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేకువజాము నుంచే వందలాది మంది సింహాచలం చేరుకుని పుష్కరిణిలో స్నానాలు చేసి భైరవస్వామిని దర్శించుకున్నారు. అనంతరం సింహగిరికి చేరుకుని తలనీలాలు సమర్పించి గంగధారలో స్నానాలు ఆచరించి అప్పన్నను దర్శించుకున్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

సింహాచలం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సింహాచలం దేవస్థానం ఏఈఓ తిరుమలేశ్వరరావు అన్నారు.శనివారం సింహగిరిపై జరిగిన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతను భక్తులకు వివరించారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈఓ సింగం రాధ, ఏఈఓ పంతం శ్రీనివాస్, పర్యవేక్షణాధికారులు త్రిమూర్తులు, కెఎస్ఎన్ మూర్తి, జీవీవీ ఎస్‌కే ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మధురవాడలో బీఎంఎస్ యూనిట్ ప్రారంభం

మధురవాడ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ యూనిట్ బీఎంఎస్ మధురవాడ యూనిట్‌ను 7వ వార్డు మిథిలాపురి వుడాకాలనీలో బీజేపీ నాయకులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వుడా కాలనీ నుంచి ఐటీ జంక్షన్ వరకు ఉన్న దుకాణాల యజమానులు తమ సమస్యలను వివరించారు.





మండల స్థాయి పోటీల్లో లక్ష్మీపురం, పద్మనాభం విద్యార్థినుల ప్రతిభ

భీమునిపట్నం (రూరల్), పద్మనాభం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం పోటీల్లో లక్ష్మీపురం ఉన్నత పాఠశాల, పద్మనాభం కేజీబీవీ విద్యార్థినులు ప్రతిభ చూపారు. ఈమేరకు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ శనివారం నగరంలోని తోటగరువు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బాలికలకు బహుమతులు అందించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


తగరపువలస, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు చిత్తశుద్ధితో కృషి చేయాలని, ఈమేరకు స్వచ్ఛ వాయువు పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. శ్రీవాణి తెలిపారు. శనివారం ఆమె కళాశాల విద్యార్థులతో సమావేశమయ్యారు. మంగళవారం నుంచి రోజుకో కార్యక్రమం ద్వారా విద్యార్థులకు, గ్రామస్తులకు పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శి సాయి దీప్తి, తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నిరోధక టీకాలు

సాగర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : సాగర్‌నగర్ అర్బన్ ఆరోగ్య కేంద్రంలో బాలికలకు వాల్తేర్ ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచితంగా గర్భాశయ క్యాన్సర్ నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 15 ఏళ్లలోపు బాలికలు రెండు డోసులు, 15 ఏళ్ల దాటిన వారు మూడు డోసులు తీసుకోవాలన్నారు. ఆడ పిల్లలు ఉన్న తల్లిదండ్రులు చొరవ తీసుకుని బాలికలకు టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ చైర్మన్ అరుణ శ్రీ, అధ్యక్షురాలు ఎం. స్వాతి, కార్యదర్శి లక్ష్మీ ప్రసూన, ఆరోగ్య కేంద్రం వైద్యులు స్మయన్ తేజ్ పాల్గొన్నారు.


బాలికలకు టీకాలు వేస్తున్న వైద్యులు





ఆయుర్వేద మందులు పంపిణీ

పద్మనాభం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) :అయినాడ రామాలయంలో హైదరాబాద్‌కు చెందిన హ్యూమన్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కురిమిన లీలావతి ప్రారంభించారు. వైద్యులు 120 మందికి పరీక్షలు చేసి, మందులు అందజేశారు.

సూపర్ జీఎస్‌టీపై అవగాహన ర్యాలీ

సింహాచలం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : సూపర్ జీఎస్‌టీపై ప్రజలకు అవగాహన అవసరమని జిల్లా రవాణా శాఖ డీటీవో జె.మాధవి అన్నారు. శనివారం ఆమె గోపాలపట్నం పోలీసులతో కలిసి తొలిపావంచా వద్ద జీఎస్‌టీ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎస్‌టీ తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

ఘనంగా తులా సంక్రమణ పూజలు

సింహాచలం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : అప్పన్న సన్నిధిలో శనివారం తులా సంక్రమణ పూజలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తి గోవిందరాజస్వామి,ఉభయదేవేరులను శోభాయమానంగా అలంకరించి పల్లకిలో ఉంచారు.ఆలయ విద్వాంసుల నాదస్వరాలపనలు, పండితుల చతుర్వేద పఠనాలు నడుమ స్వామివారి తిరువీధి ఉత్సవం మాడవీధుల్లో వైభవంగా జరిగింది. మార్గం పొడవునా భక్తులు ఫల, పుష్పాలు, కర్పూర నీరాజనాలిచ్చి దేవదేవుణ్ని స్వాగతించారు.



రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్

▸ ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ



మాట్లాడుతున్న షేక్ మహ్మద్ అలీ

అక్కయ్యపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ తెలిపారు. స్థానిక మౌలానా అబుల్‌కలాం ఆజాద్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ మంత్రి మహ్మద్ ఫరూక్ ఆదేశాల మేరకు ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ముతవల్లీలు, నిర్వహణ కమిటీల కోసం వక్ఫ్ రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. వక్ఫ్ రికార్డులు, ఆస్తులు, ఆదాయం నిర్వహణలో పారదర్శకతను పెంచి, మిగిలిన ఆదాయాన్ని ముస్లిం సమాజ సంక్షేమానికి ఎలా ఉపయోగించాలో మార్గనిర్దేశం చేశామన్నారు. ముతవల్లీలు ఆస్తులను ఎలా భద్రపరచాలి? ఆదాయాన్ని ఎలా ఖర్చు చేయాలి? నిధులను ఎలా నిర్వహించాలనే దానిపై అవగాహన కల్పించామన్నారు. ఆన్‌లైన్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తుల సమాచారాన్ని అప్‌లోడ్ చేసే సమయంలో జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సహాయం తీసుకోవాలని ముతవల్లీలు, నిర్వహణ కమిటీలను ఆదేశించామన్నారు. విశాఖపట్నంలోని దర్గా హజరత్ ఇషాక్ అలీ మదీనా సమీపంలో ఉన్న భవనంలో శిక్షణ పొందిన వారికి మిషన్, సర్టిఫికెట్ ఇచ్చి గౌరవంగా బతికేందుకు సహకరించడం ఈ పథకం లక్ష్యమనారు. సమావేశంలో డాక్టర్ రఫియా, ముక్రం, ముజేబీ, మైనార్టీ వెల్ఫేర్ అధికారి సత్యపద్మ పాల్గొన్నారు.

నవంబరులో ఏపీ హ్యాకథాన్

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సృజనాత్మక ఆవిష్కరణలను రూపొందించే స్టార్టప్ సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించే హ్యాక్ ఏపీ హ్యాకథాన్ కార్యక్రమాన్ని నవంబరు నెలలో విశాఖ వేదికగా నిర్వహిస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం ఇందుకు సంబంధించిన పోస్టరును ఆయన ఆవిష్కరించారు. సీపోఈఈటీ, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. విద్యుత్ రంగానికి సంబంధించిన వాస్తవ సమస్యలకు వినూత్న సాంకేతిక పరిష్కారాలు చూపగల స్టార్టప్ సంస్థలు ఇందులో పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరక్టర్లు డి.చంద్రం, టీవీ సూర్యప్రకాశ్, టి.వనజ, సీజేఎం డి.సుమన్ కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

2 నెలల్లో 70 వేల సూర్యఘర్ యూనిట్లు

... 7వ పేజీ తరువాయి

లక్ష్యం చేరుకోవాలన్నారు. విద్యుత్, గ్రామ సచివాలయాల కార్యదర్శులు ఈ పథకం ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పథకం, వ్యయం, ప్రభుత్వ రాయితీ, తగ్గనున్న విద్యుత్ బిల్లుల వంటి అంశాలను వివరించాలన్నారు. దీనికి సహకరించే గ్రామ,వార్డు కార్యదర్శులకు వెండర్ల ద్వారా ఇన్సెంటివ్‌లు అందిస్తామన్నారు. ఈపీడీసీఎల్ విశాఖ సర్కిల్ ఎస్ఈ శ్యాంబాబు మాట్లాడుతూ, కిలోవాట్‌కు రూ.65 వేలు ఖర్చు అవుతుందని, రూ.30 వేలు రాయితీ లభిస్తుందని,150 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇంటిపైన గానీ, ఖాళీ స్థలంలో గానీ 10/10 అడుగుల స్థలం సరిపోతుందన్నారు. ఒక్కసారి పెట్టుబడి పెడితే 20 ఏళ్ల వరకూ విద్యుత్ భారం ఉండదన్నారు. జేసీ మయూర్‌అశోక్, జెడ్పీ సీఈఓ నారాయణమూర్తి, జడ్సీలు, తదితరులు పాల్గొన్నారు.

నవంబరులో సర్దార్ పటేల్ వంతెన ప్రారంభం

▸ 70 ఏళ్ల పాటు ఈ వంతెనకు ఎటువంటి ఇబ్బంది ఉండదు

▸ వంతెన పనులను పరిశీలించిన గణబాబు



వంతెనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

మల్కాపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): డాక్‌యార్డు సమీపంలో దాదాపు నిర్మాణం పూర్తయిన సర్దార్ వల్లబాయ్ పటేల్ వంతెనను రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వంతెనను పూర్తిగా పరిశీలించారు. నవంబరు మొదటి వారంలో ఈ వంతెనను ప్రారంభించనున్నామన్నారు. వంతెన నిర్మాణానికి పోర్టు యాజమాన్యం రూ.30 కోట్లు ఖర్చు చేసిందని, దాదాపు 70 ఏళ్ల పాటు ఈ వంతెనకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ వంతెనను పూర్తిగా ఆధునిక పద్ధతుల్లో నిర్మించారని, దీనిపై అన్ని రకాల వాహనాలు ప్రయాణాలు సాగించవచ్చని వెల్లడించారు.

నవంబరులో అంతర్జాతీయ సమ్మిట్

నవంబర్‌లో విశాఖలో అంతర్జాతీయ సమ్మిట్ జరగనున్నదని, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో విశాఖ నగరాన్ని ప్రపంచ పటంలో ఉన్నతంగా చూపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పర్యాటక, పారిశ్రామిక, ఐటీ రంగాలను నగరంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు. పోర్టు అధికారులు, డాక్‌యార్డు టీఎస్‌టీయూసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శతాబ్ది ఉత్సవాలకు నిధుల కొరత!

... 7వ పేజీ తరువాయి

తెలియడం లేదని పలువురు అధికారులు పేర్కొంటున్నారు. సాధారణంగా శతాబ్ది వేడుకలకు నిర్వహణ ఇంత బడ్జెట్ కావాలన్న ప్రతిపాదనలు పెట్టి ఉంటే ఆ మేరకు ప్రభుత్వ వర్గాలు విడుదల చేస్తాయి. కానీ, అధికారుల నుంచి ప్రతిపాదనలు లేకపోవడంతోనే ప్రభుత్వం కూడా పట్టనట్టు ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

అనుబంధ కాలేజీలు ముందుకు వచ్చినా...

ఏయూ పరిధిలో సుమారు 200 వరకు డిగ్రీ, మరో 60 బీఈడీ, మరో 50 వరకు లా కాలేజీలు ఉన్నాయి. ఆయా కాలేజీల్లో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుండడంతో అనుబంధ కాలేజీలకు చెందిన ప్రతినిధులు కొద్దిరోజులు కిందట వర్సిటీ ఉన్నతాధికారులను కలిశారు. తమ వంతుగా వేడుకలకు అవసరమైన నిధులను అందిస్తామని ముందుకువచ్చారు. అయితే, వర్సిటీ ఉన్నతాధికారులు అందుకు ససేమిరా అనడంతో వారంతా ఆశ్చర్యపోయారు. సాధారణంగా దాతలు, పూర్వ విద్యార్థులు, అనుబంధ కాలేజీల నుంచి నిధులను సమీకరించి పెద్దఎత్తున ఉత్సవాలను నిర్వహించాలని ఎవరైనా భావిస్తారు. అందుకు విరుద్ధంగా అనుబంధ కాలేజీలకు చెందిన ప్రతినిధులు ముందుకు వచ్చి సహకారాన్ని అందిస్తామని చెప్పినా..అధికారులు కాదనడంతో ఏమీ చేయలేక వారంతా వెనుతిరిగారు.

మౌన ముద్రలో ఏఏఏ

ఏయూ పూర్వ విద్యార్థి అయిన గ్రంధి మల్లికార్జున రావు నేతృత్వంలోని ఆంధ్ర యూనివర్సిటీ అలూమ్నీ అసోసియేషన్ (ఏఏఏ) గత కొన్నాళ్లుగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించింది. శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏఏఏ తొలుత భారీ ప్రణాళికలను వేసింది. దేశ,విదేశాలకు చెందిన పూర్వ విద్యార్థుల నుంచి భారీగా నిధులు సమీకరించాలని యోచించింది. అవసరమైతే శతాబ్ది వేడుకలకు గుర్తుగా ఏదైనా నిర్మాణం చేపట్టాలని భావించింది. అయితే, వర్సిటీ అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో మిన్నకున్నట్టు తెలిసింది.

ఇప్పుడెలా మరి..

శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వర్సిటీలోని అనేక విభాగాల్లో సెమినార్లు, కాన్ఫరెన్స్‌లు, ఇతర కార్యక్రమాలను నిర్వహించారు. ఒక్కో కాన్ఫరెన్స్ నిర్వహణకు కనీసం రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ప్రాథమికంగా సదరు విభాగాధిపతులు తమకు ఉన్న పరిచయాల అవసరమైనవి సమకూర్చుకున్నారు. నిర్వహణకు అయిన ఖర్చులు ఇవ్వడం లేదంటూ పలువురు విభాగాధిపతులు వాపోతున్నారు. ఇకపోతే, వేడుకల్లో భాగంగా భారీఎత్తున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు వర్సిటీ అధికారులు శ్రీకారం చుట్టారు. అయితే, నిధులు లేకపోవడంతో ఏం చేయాలో తెలియక నిర్వహణ బాధ్యత తీసుకున్నవారు తలలు పట్టుకున్నట్టు తెలిసింది. ఇప్పటికైనా ఏయూ అధికారులు శతాబ్ది వేడుకల నిర్వహణ, ఖర్చులపై దృష్టిసారించి నిధుల సమీకరించుకోవడంపై దృష్టిసారిస్తే బాగుంటుందని సీనియర్ ప్రొఫెసర్లు సూచిస్తున్నారు. ఇప్పటికే ఆరు నెలలు పూర్త యిందని, మిగిలిన ఆరు నెలలైనా వేడుకలు గ్రాండ్‌గా నిర్వహించేలా చూడాలని పూర్వ విద్యార్థులు, విద్యార్థులు కోరుతున్నారు.

విద్యార్థుల ప్రాంక్ పైత్యం

భవనం పై నుంచి దూకేస్తున్నట్టు భయపెట్టిన వైనం



భవనం పైనుంచి దూకేస్తామంటూ భయపెడుతున్న విద్యార్థులు

మద్దిలపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : యువతపై సోషల్ మీడియా మానియా ఎలా ఉంటుందో తెలియజేసే ఉదంతం ఒకటి నగరంలో శనివారం చోటు చేసుకొంది. యువత రీల్స్, ప్రాంక్ మోజులో పరిస్థితులను గమనించకుండా, పరిణామాలను అంచనా వేయకుండా చేసిన ఓ విన్యాసం అక్కడి వారికి దడ పట్టించింది. చివరకు 'ఇదంతా ఒత్తిదే' అంటూ ఆకతాయి కుర్రకారు చెప్పినా అక్కడి వారు చాలా సేపటి వరకూ నమ్మలేని పరిస్థితి నెలకొంది. వివరాలిలా ఉన్నాయి. మద్దిలపాలెంలోని చైతన్యనగర్ అరఫై అడుగుల రోడ్డులో నిర్వహిస్తున్న భీష్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, సైన్స్ కళాశాల అయిదంతస్తుల భవనంపై ఇద్దరు విద్యార్థులు కిందకు దూకే ప్రయత్నం చేశారు. ఆత్మ హత్య చేసుకుంటామంటూ భయపెట్టారు. వారిద్దరినీ చూసిన అక్కడి వారు 'దూకొద్దు దూకొద్దు..' అంటూ కింద నుంచి అరవడం మొదలుపెట్టారు. ఫ్యాకల్టీ, విద్యార్థులు పెద్ద ఎత్తున గుమిగూడి వీడియోలు తీస్తూ ఒకటే హల్‌చల్ చేశారు. అంతలోనే మరో ఇద్దరు విద్యార్థులు నాలుగో అంతస్తుకు చేరుకొని ఐదో అంతస్తు పై నుంచి దూకెస్తామంటూ బెదిరిస్తున్న విద్యార్థులను రక్షిస్తున్నట్టు కలరింగ్ ఇచ్చారు. పై నుంచి దూకేస్తామని అరుస్తున్న యువకులు.. కింద నుంచి 'వద్దు వద్దు..'అంటూ అరుస్తూ ఫోన్లలో వీడియోలు తీస్తున్న విద్యార్థులతో ఆ ప్రాంతమంతా హడలిపోయింది. కొద్ది క్షణాలు అక్కడ ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కాలేదు. స్థానికులు, అటుగా వెళుతున్న వారంతా పనులు మానుకొని నిల్చొని ఏం జరుగుతుందోనని భయాందోళనలకు గురయ్యారు. అంతలో పైన ఉన్న విద్యార్థులు క్రాకర్స్ కాల్చి 'వెల్కమ్ ఫ్రెషర్స్..' అంటూ కిందకు రంగుల పేపర్లు పేల్చారు. ఇదంతా భీష్మ ఇనిస్టిట్యూట్ విద్యార్థుల ప్రాంక్ పైత్యమని తెలిసిన స్థానికులు, ప్రయాణికులు తిట్టిపోశారు. ఆత్మ హత్య పేరుతో ప్రాంక్‌లేంటని మండిపడ్డారు. విద్యార్థులకు మంచి చెప్పాల్సిన ఫ్యాకల్టీ సైతం సెల్‌ఫోన్లలతో వీడియోలు తీసి హడవుడి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. పొరపాటున విద్యార్థులు పడిపోతే తల్లిదండ్రుల కడుపుకోత ఎవరు తీర్చుతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి ప్రాణాంతక,ఆకతాయి చర్యలకు పాల్పడకుండా ఇనిస్టిట్యూట్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విశాఖ-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దీపావళి రద్దీని దృష్టిలో పెట్టుకుని విశాఖ-చర్లపల్లి మధ్య ఒక ట్రిప్ (రానుపోను) ప్రత్యేక రైలు ప్రవేశపెడుతున్నట్టు అధికారులు తెలిపారు. 08541 నంబర్ గల రైలు ఈ నెల 21న సాయంత్రం 5.30కు విశాఖలో బయలుదేరి మర్నాడు ఉదయం 8 గంటలకు చర్లపల్లి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08542 నంబర్ గల రైలు 22న మధ్యాహ్నం 3.30కు చర్లపల్లిలో బయలుదేరి మర్నాడు ఉదయం 7కు విశాఖ చేరుతుంది. వీటికి 4 జనరల్ సెకండ్ క్లాసు, 11 స్లీపర్, 3 థర్డ్ ఏసీ, 2 సెకండ్ క్లాసు కమ్ లగేజి కమ్ సిట్టింగ్ కోచ్‌లు ఉంటాయి.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సీతంపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సైబర్‌నేరాల ఉచ్చులో పడకుండా అవగాహన పెంచుకుని, తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి విద్యార్థులకు సూచించారు. ద్వారకానగర్‌లోని ఓ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై శనివారం అవగాహన కల్పించారు. యువత ఆన్‌లైన్ గేమ్‌లు, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలన్నారు. క్రైమ్ సీఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

ఆరిలోవ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : అపోలో ఆస్పత్రి సమీపంలో గల బీఆర్టీఎస్ రోడ్డులో శనివారం రాత్రి సుమారు ఎనిమిదిన్నర గంటల సమయంలో రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో 30 ఏళ్ల మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

సింహాచలం నుంచి హనుమంతవాక వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు అపోలో ఆస్పత్రి సమీపంలోని బీఆర్టీఎస్ రోడ్డు వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని మహిళను ఢీకొనడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించినట్టు సీఐ చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.





బంగారు భవితకు చదువే ప్రధాన సాధనం

- బాలికలు స్ఫూర్తిదాయక విజయాలు సాధించాలి
- కలెక్టర్ హరేంధిర ప్రసాద్
- ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం


విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పాల్గొన్న డీఈవో ప్రేమ్‌కుమార్, డీవైఈవో సోమేశ్వరరావు, సమగ్ర శిక్ష ఏపీసీ చంద్రశేఖర్ తదితరులు

ఆరిలోవ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : కలల సాధన, బంగారు భవిష్యత్తుకు చదువే ప్రధాన మార్గమని, అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. తోటగరువు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నింటికి మూలాధారం చదువే అని, కాబట్టి చదువు విషయంలో ఏమాత్రం అశ్రద్ధ చేయవద్దని హితవు పలికారు. కష్టపడి చదివి ఇష్టమైన రంగాల్లో ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. ఒక సునీతా విలియమ్స్, పీవీ సింధులా తయారయ్యేందుకు ప్రతి బాలిక ప్రయత్నించాలన్నారు. మాజీ రాష్ట్రపతి, స్వర్గీయ అబ్దుల్ కలామ్ చెప్పినట్టుగా కలలు కనాలని, వాటి సాధన కోసం నిత్యం కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. నిజాయితీగా కృషి చేస్తే తల్లితండ్రులు, సమాజం, అధికారులు అండగా ఉంటారన్నారు. ఇటీవల వచ్చిన పరీక్షా ఫలితాలల్లో టాపర్లుగా అమ్మాయిలే ఉండడం గొప్ప విషయమన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మీ విజయం మరిందరు బాలికలకు స్ఫూర్తిగా ఉండాలన్నారు. ఎప్పుడైనా అనూహ్య పరిస్థితులు ఎదురై ఇబ్బందులు ఎదురైతే ఉపాధ్యాయుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లాలన్నారు. ఎవరి నుంచైనా వేధింపులు వంటివి ఎదురైనప్పుడు టోల్ ఫ్రీ నంబర్ 1098కు సమాచారం ఇవ్వాలన్నారు.

ఈ సందర్భంగా చిన్నారులు ఏర్పాటు చేసిన వైట్ బోర్డుపై బాలికా సంరక్షణకు మద్దతు తెలుపుతూ కలెక్టర్ సంతకం చేశారు. చదువులో ప్రతిభ కనబరిచిన వారు, వివిధ పోటీల్లో గెలిచిన వారికి కలెక్టర్ జ్ఞాపికలను ప్రదానం చేశారు.

కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ రామలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్, సమగ్రశిక్ష ఏపీసీ చంద్రశేఖర్, డెప్యూటీ డీఈవో సోమేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దుర్గాభవానీ, 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







మెరుగైన వైద్యానికి నియోనటాలజీ శిక్షణ అవసరం

- కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ప్రీ మెచ్యూర్ బేబీని రక్షించడానికి నియోనటాలజీ (నవజాత శిశువుల వైద్యశాస్త్రం)లో తగిన శిక్షణ అవసరమని, ఆ మేరకు నగరంలో శిక్షణ కేంద్రం ఉంటే బాగుంటుందని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి అభిప్రాయపడ్డారు. ఎంవీపీ కాలనీలోని గాదిరాజు ఫంక్షన్ హాలులో శనివారం నగరంలోని లోటస్ ఆస్పత్రి నిర్వహించిన మిరాకిల్స్ డే కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ మెచ్యూర్ బేబీ పోరాడి గెలిచి భూమిపైకి వస్తుందన్నారు. తక్కువ పరిమాణంలో పుట్టిన బిడ్డల్లో యాభై శాతం మంది మృత్యువుకు దగ్గరగా ఉంటారని, అలాంటి వారికి సరైన వైద్యం అందించడం చాలా అవసరమని నియోనటాలజీ, పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ కె.శేషగిరి, డాక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రీ మెచ్యూర్ బేబీలుగా పుట్టిన వారి తల్లిదండ్రులను ఆస్పత్రి యాజమాన్యం వేదికపై సత్కరించింది. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సుబ్బరాజు, డాక్టర్ ఎం.శ్రీనివాస్, డాక్టర్ సీహెచ్ మాధురి, ఆస్పత్రి డెరెక్టర్ కేవీ కృష్ణవర్ధన్ తదితరులు ప్రసంగించారు.

ఆకట్టుకున్న భారతీయ సంస్కృతి, వారసత్వ ప్రదర్శన

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీలోని శ్రీసత్యసాయి విద్యావిహార్‌లో శనివారం భారతీయ సంస్కృతి, వారసత్వం అనే అంశంపై ఏకోహం బహుశ్యామ్ అనే థీమ్‌తో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. శ్రీసత్యసాయి నేషనల్ కౌన్సిల్ మార్గదర్శకత్వంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సత్యసాయి ట్రస్టు సభ్య కార్యదర్శి ఎంవీఆర్ శేషసాయి ముఖ్య అతిథిగా విచ్చేశారు. సంస్కృతీ, వారసత్వ వైభవం కళ్లకు కట్టినట్టుగా విద్యార్థులు దృశ్యావలోకనాన్ని ప్రదర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రదర్శనను తిలకించారు.







ఆరిలోవలో బాణసంచా స్వాధీనం

రామ్‌నగర్ అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వ చేసిన రూ.70 వేల బాణసంచాను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసు కమిషనరేట్ కార్యాలయం అధికారులు తెలియజేశారు. శనివారం ఆరిలోవ వద్ద సూరికిశోర్ అనే వ్యక్తి వద్ద రూ.70 వేల విలువ చేసే అక్రమంగా బాణసంచాను కలిగి ఉండడంతో పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడులు జరిపి వాటిని స్వాధీనం చేసుకున్నారు, అనుమతులు లేకుండా స్టాక్ ఇళ్ల, షాపుల జనసముదాయాల్లో గోడౌన్లలో ఉంచితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

'సురక్షితంగా దీపావళి జరుపుకోవాలి'

ఆరిలోవ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : దీపావళి పండుగను అందరూ, సురక్షితంగా జరుపుకోవాలని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల అత్యవసర సేవల ఇన్‌చార్జి డాక్టర్లు అర్పితారెడ్డి, నికాత్‌దాస్ కోరారు. పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. బాణసంచాలు కాల్చినపుడు కంటికి గాయమైతే శుభ్రమైన నీరు లేదా సెలైన్ నీరుతో శుభ్రం చేయాలన్నారు.. కంటి నలపకూడదని చెప్పారు. అత్యవసర పరిస్థితిలో ఫోన్: 7095031666, 9396712020లో సంప్రదించాలని సూచించారు.







జీఎస్టీపై అవగాహన ర్యాలీ

బీచ్‌రోడ్డు, అక్టోబర్ 18, (ఆంధ్రజ్యోతి) : సూపర్ జీఎస్టీతో ప్రతి కుటుంబానికి ఆదా అవుతుందని ఈపీడీసీఎల్ (ఆపరేషన్ సర్కిల్) సూపరింటెండెంట్ ఇంజినీరు జి. శ్యామ్ బాబు పేర్కొన్నారు. శనివారం ఆర్కే బీచ్ వద్ద ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునరుత్పాదక రంగానికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జీఎస్టి 2.0 తో కలిగే ప్రయోజనాలు ప్రజలకు వివరించేందుకు అవగాహన కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ సంస్కరణలతో సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగిందని వెల్లడించారు. పన్నులు తగ్గడంతో గృహవస్తువుల నుంచి నిర్మాణ సామగ్రి వరకు ధరలు తగ్గాయన్నారు. సోలార్ ప్యానెల్స్ మీద జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతం వరకు తగ్గిందని, ప్రతి కుటుంబానికి పది వేల రూపాయల వరకు ఆదా అయిందని వెల్లడించారు. అనంతరం ఆర్కే బీచ్ కాళికామాత దేవాలయం నుంచి వైఎంసీఏ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఈపీడీసీఎల్‌లో ఉన్నతాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







వైసీపీ నేతల తీరు ఆక్షేపణీయం

- టీడీపీ నేత బైరెడ్డి పోతన్నరెడ్డి

పెదవాల్తేరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని టీడీపీ జోన్-1 మీడియా కో-ఆర్డినేటర్, టీడీపీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు బైరెడ్డి పోతన్న రెడ్డి తీవ్ర విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మక గూగుల్ డేటా సెంటర్‌తో పాటు అనేక కంపెనీలు విశాఖకు రావడాన్ని వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ రాష్ట్రాభివద్ధికి ఎంతో కృషి చేస్తుండగా, మరోవైపు జగన్ బ్యాచ్ దుష్ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. వైసీపీ నేతలు తమ పార్టీ నేతలకు భంగం కలిగే విధంగా పోస్టులుపెడితే సహించేది లేదని హెచ్చరించారు.

రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్

ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ

అక్కయ్యపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ తెలిపారు. స్థానిక మౌలానా అబుల్ కలాం ఆజాద్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ మంత్రి మహ్మద్ ఫరూక్ ఆదేశాల మేరకు ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ముతవల్లీలు, నిర్వహణ కమిటీల కోసం వక్ఫ్ రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. వక్ఫ్ రికార్డులు, ఆస్తులు, ఆదాయం నిర్వహణలో పారదర్శకతను పెంచి, మిగిలిన ఆదాయాన్ని ముస్లిం సమాజ సంక్షేమానికి


మాట్లాడుతున్న షేక్ మహ్మద్ అలీ

ఎలా ఉపయోగించాలో మార్గనిర్దేశం చేశామన్నారు. ముతవల్లీలు ఆస్తులను ఎలా భద్రపరచాలి? ఆదాయాన్ని ఎలా ఖర్చు చేయాలి? నిధులను ఎలా నిర్వహించాలనే దానిపై అవగాహన కల్పించామన్నారు. ఆన్‌లైన్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తుల సమాచారాన్ని అప్‌లోడ్ చేసే సమయంలో జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సహాయం తీసుకోవాలని ముతవల్లీలు, నిర్వహణ కమిటీలను ఆదేశించామన్నారు. విశాఖపట్నంలోని దర్గా హజరత్ ఇషాక్ అలీ మదీనా సమీపంలో ఉన్న భవనంలో శిక్షణ పొందిన వారికి మిషన్, సర్టిఫికెట్ ఇచ్చి గౌరవంగా బతికేందుకు సహకరించడం ఈ పథకం లక్ష్యమనారు. సమావేశంలో డాక్టర్ రఫియా, ముక్రం, ముజీబీ, మైనార్టీ వెల్ఫేర్ అధికారి సత్యపద్మ పాల్గొన్నారు.

నవంబరులో ఏపీ హ్యాకథాన్

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సృజనాత్మక ఆవిష్కరణలను రూపొందించే స్టార్టప్ సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించే హ్యాక్ ఏపీ హ్యాకథాన్ కార్యక్రమాన్ని నవంబరు నెలలో విశాఖ వేదికగా నిర్వహిస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం ఇందుకు సంబంధించిన పోస్టరును ఆయన ఆవిష్కరించారు. సీవోఈఈటీ, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. విద్యుత్ రంగానికి సంబంధించిన వాస్తవ సమస్యలకు వినూత్న సాంకేతిక పరిష్కారాలు చూపగల స్టార్టప్ సంస్థలు ఇందులో పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరక్టర్లు డి.చంద్రం, టీవీ సూర్యప్రకాశ్, టి.వనజ, సీజేఎం డి.సుమన్ కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

2 నెలల్లో 70 వేల సూర్యఘర్ యూనిట్లు

... 7వ పేజీ తరువాయి

లక్ష్యం చేరుకోవాలన్నారు. విద్యుత్, గ్రామ సచివాలయాల కార్యదర్శులు ఈ పథకం ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పథకం, వ్యయం, ప్రభుత్వ రాయితీ, తగ్గనున్న విద్యుత్ బిల్లుల వంటి అంశాలను వివరించాలన్నారు. దీనికి సహకరించే గ్రామ, వార్డు కార్యదర్శులకు వెండర్ల ద్వారా ఇన్సెంటివ్‌లు అందిస్తామన్నారు. ఈపీడీసీఎల్ విశాఖ సర్కిల్ ఎస్ఈ శ్యాంబాబు మాట్లాడుతూ, కిలోవాట్‌కు రూ.65 వేలు ఖర్చు అవుతుందని, రూ.30 వేలు రాయితీ లభిస్తుందని, 150 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇంటిపైన గానీ, ఖాళీ స్థలంలో గానీ 10/10 అడుగుల స్థలం సరిపోతుందన్నారు. ఒక్కసారి పెట్టుబడి పెడితే 20 ఏళ్ల వరకూ విద్యుత్ భారం ఉండదన్నారు. జేసీ మయూర్‌అశోక్, జెడ్పీ సీఈఓ నారాయణమూర్తి, జడ్పీలు, తదితరులు పాల్గొన్నారు.



నవంబరులో సర్దార్ పటేల్ వంతెన ప్రారంభం

70 ఏళ్ల పాటు ఈ వంతెనకు ఎటువంటి ఇబ్బంది ఉండదు

వంతెన పనులను పరిశీలించిన గణబాబు

మల్కాపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): డాక్‌యార్డు సమీపంలో దాదాపు నిర్మాణం పూర్తయిన సర్దార్ వల్లబాయ్ పటేల్ వంతెనను రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వంతెనను పూర్తిగా పరిశీలించారు. నవంబరు మొదటి వారంలో ఈ వంతెనను ప్రారంభించనున్నామన్నారు. వంతెన నిర్మాణానికి పోర్టు యాజమాన్యం రూ.30 కోట్లు ఖర్చు చేసిందని, దాదాపు 70 ఏళ్ల పాటు ఈ వంతెనకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ వంతెనను పూర్తిగా ఆధునిక పద్ధతుల్లో నిర్మించారని, దీనిపై అన్ని రకాల వాహనాలు ప్రయాణాలు సాగించవచ్చని వెల్లడించారు.

నవంబరులో అంతర్జాతీయ సమ్మిట్

నవంబర్‌లో విశాఖలో అంతర్జాతీయ సమ్మిట్ జరగనున్నదని, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో విశాఖ నగరాన్ని ప్రపంచ పటంలో ఉన్నతంగా చూపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పర్యాటక, పారిశ్రామిక, ఐటీ రంగాలను నగరంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు. పోర్టు అధికారులు, డాక్‌యార్డు టీఎన్‌టీయూసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


వంతెనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు





శతాబ్ది ఉత్సవాలకు నిధుల కొరత!

... 7వ పేజీ తరువాయి

తెలియడం లేదని పలువురు అధికారులు పేర్కొంటున్నారు. సాధారణంగా శతాబ్ది వేడుకలకు నిర్వహణ ఇంత బడ్జెట్ కావాలన్న ప్రతిపాదనలు పెట్టి ఉంటే ఆ మేరకు ప్రభుత్వ వర్గాలు విడుదల చేస్తాయి. కానీ, అధికారుల నుంచి ప్రతిపాదనలు లేకపోవడంతోనే ప్రభుత్వం కూడా పట్టనట్టు ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

అనుబంధ కాలేజీలు ముందుకు వచ్చినా...


ఏయూ పరిధిలో సుమారు 200 వరకు డిగ్రీ, మరో 60 బీఈడీ, మరో 50 వరకు లా కాలేజీలు ఉన్నాయి. ఆయా కాలేజీల్లో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుండడంతో అనుబంధ కాలేజీలకు చెందిన ప్రతినిధులు కొద్దిరోజులు కిందట వర్సిటీ ఉన్నతాధికారులను కలిశారు. తమ వంతుగా వేడుకలకు అవసరమైన నిధులను అందిస్తామని ముందుకువచ్చారు. అయితే, వర్సిటీ ఉన్నతాధికారులు అందుకు ససేమిరా అనడంతో వారంతా ఆశ్చర్యపోయారు. సాధారణంగా దాతలు, పూర్వ విద్యార్థులు, అనుబంధ కాలేజీల నుంచి నిధులను సమీకరించి పెద్దఎత్తున ఉత్సవాలను నిర్వహించాలని ఎవరైనా భావిస్తారు. అందుకు విరుద్ధంగా అనుబంధ కాలేజీలకు చెందిన ప్రతినిధులు ముందుకు వచ్చి సహకారాన్ని అందిస్తామని చెప్పినా..అధికారులు కాదనడంతో ఏమీ చేయలేక వారంతా వెనుతిరిగారు.

మౌన ముద్రలో ఏఏఏ

ఏయూ పూర్వ విద్యార్థి అయిన గ్రంధి మల్లికార్జున రావు నేతృత్వంలోని ఆంధ్ర యూనివర్సిటీ అలూమ్నీ అసోసియేషన్ (ఏఏఏ) గత కొన్నాళ్లుగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించింది. శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏఏఏ తొలుత భారీ ప్రణాళికలను వేసింది. దేశ, విదేశాలకు చెందిన పూర్వ విద్యార్థుల నుంచి భారీగా నిధులు సమీకరించాలని యోచించింది. అవసరమైతే శతాబ్ది వేడుకలకు గుర్తుగా ఏదైనా నిర్మాణం చేపట్టాలని భావించింది. అయితే, వర్సిటీ అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో మిన్నకున్నట్టు తెలిసింది.

ఇప్పుడెలా మరి..

శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వర్సిటీలోని అనేక విభాగాల్లో సెమినార్లు, కాన్ఫరెన్స్‌లు, ఇతర కార్యక్రమాలను నిర్వహించారు. ఒక్కో కాన్ఫరెన్స్ నిర్వహణకు కనీసం రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ప్రాథమికంగా సదరు విభాగాధిపతులు తమకు ఉన్న పరిచయాల అవసరమైనవి సమకూర్చుకున్నారు. నిర్వహణకు అయిన ఖర్చులు ఇవ్వడం లేదంటూ పలువురు విభాగాధిపతులు వాపోతున్నారు. ఇకపోతే, వేడుకల్లో భాగంగా భారీఎత్తున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు వర్సిటీ అధికారులు శ్రీకారం చుట్టారు. అయితే, నిధులు లేకపోవడంతో ఏం చేయాలో తెలియక నిర్వహణ బాధ్యత తీసుకున్నవారు తలలు పట్టుకున్నట్టు తెలిసింది. ఇప్పటికైనా ఏయూ అధికారులు శతాబ్ది వేడుకల నిర్వహణ, ఖర్చులపై దృష్టి సారించి నిధుల సమీకరించుకోవడంపై దృష్టిసారిస్తే బాగుంటుందని సీనియర్ ప్రొఫెసర్లు సూచిస్తున్నారు. ఇప్పటికే ఆరు నెలలు పూర్తయిందని, మిగిలిన ఆరు నెలలైనా వేడుకలు గ్రాండ్‌గా నిర్వహించేలా చూడాలని పూర్వ విద్యార్థులు, విద్యార్థులు కోరుతున్నారు.







విద్యార్థుల ప్రాంక్ పైత్యం

భవనం పై నుంచి దూకేస్తున్నట్టు భయపెట్టిన వైనం

మద్దిలపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : యువతపై సోషల్ మీడియా మానియా ఎలా ఉంటుందో తెలియజేసే ఉదంతం ఒకటి నగరంలో శనివారం చోటు చేసుకొంది. యువత రీల్స్, ప్రాంక్ మోజులో పరిస్థితులను గమనించకుండా, పరిణామాలను అంచనా వేయకుండా చేసిన ఓ విన్యాసం అక్కడి వారికి దడ పట్టించింది. చివరకు 'ఇదంతా ఒత్తిదే' అంటూ ఆకతాయి కుర్రకారు చెప్పినా అక్కడి వారు చాలా సేపటి వరకూ నమ్మలేని పరిస్థితి నెలకొంది. వివరాలిలా ఉన్నాయి. మద్దిలపాలెంలోని చైతన్యనగర్ అరవై అడుగుల రోడ్డులో నిర్వహిస్తున్న భీష్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, సైన్స్ కళాశాల అయిదంతస్తుల భవనంపై ఇద్దరు విద్యార్థులు కిందకు దూకే ప్రయత్నం చేశారు. ఆత్మ హత్య చేసుకుంటామంటూ భయపెట్టారు. వారిద్దరినీ చూసిన అక్కడి వారు 'దూకొద్దు దూకొద్దు..' అంటూ కింద నుంచి అరవడం మొదలుపెట్టారు. ఫ్యాకల్టీ, విద్యార్థులు పెద్దఎత్తున గుమిగూడి వీడియోలు తీస్తూ ఒకటే హల్‌చల్ చేశారు. అంతలోనే మరో ఇద్దరు విద్యార్థులు నాలుగో అంతస్థుకు చేరుకొని ఐదో అంతస్థు పై నుంచి దూకెస్తామంటూ బెదిరిస్తున్న విద్యార్థులను రక్షిస్తున్నట్టు కలరింగ్ ఇచ్చారు. పై నుంచి దూకేస్తామని అరుస్తున్న యువకులు.. కింద నుంచి 'వద్దు వద్దు..'అంటూ అరుస్తూ ఫోన్లలో వీడియోలు తీస్తున్న విద్యార్థులతో ఆ ప్రాంతమంతా హడలిపోయింది. కొద్ది క్షణాలు అక్కడ ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కాలేదు. స్థానికులు, అటుగా వెళుతున్న వారంతా పనులు మానుకొని నిల్చొని ఏం జరుగుతుందోనని భయాందోళనలకు గురయ్యారు. అంతలో పైన ఉన్న విద్యార్థులు క్రాకర్స్ కాల్చి 'వెల్కమ్ ఫ్రెషర్స్..' అంటూ కిందకు రంగుల పేపర్లు పేల్చారు. ఇదంతా భీష్మ ఇనిస్టిట్యూట్ విద్యార్థుల ప్రాంక్ పైత్యమని తెలిసిన స్థానికులు, ప్రయాణికులు తిట్టిపోశారు. ఆత్మ హత్య పేరుతో ప్రాంక్‌లేంటని మండిపడ్డారు. విద్యార్థులకు మంచి చెప్పాల్సిన ఫ్యాకల్టీ సైతం సెల్‌ఫోన్లలతో వీడియోలు తీసి హడవుడి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. పొరపాటున విద్యార్థులు పడిపోతే తల్లిదండ్రుల కడుపుకోత ఎవరు తీర్చుతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి ప్రాణాంతక, ఆకతాయి చర్యలకు పాల్పడకుండా ఇనిస్టిట్యూట్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


భవనం పైనుంచి దూకేస్తామంటూ భయపెడుతున్న విద్యార్థులు


విశాఖ-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దీపావళి రద్దీని దృష్టిలో పెట్టుకుని విశాఖ-చర్లపల్లి మధ్య ఒక ట్రిప్ (రానుపోను) ప్రత్యేక రైలు ప్రవేశపెడుతున్నట్టు అధికారులు తెలిపారు. 08541 నంబర్ గల రైలు ఈ నెల 21న సాయంత్రం 5.30కు విశాఖలో బయలుదేరి మర్నాడు ఉదయం 8 గంటలకు చర్లపల్లి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08542 నంబర్ గల రైలు 22న మధ్యాహ్నం 3.30కు చర్లపల్లిలో బయలుదేరి మర్నాడు ఉదయం 7కు విశాఖ చేరుతుంది. వీటికి 4 జనరల్ సెకండ్ క్లాసు, 11 స్లీపర్, 3 థర్డ్ ఏసీ, 2 సెకండ్ క్లాసు కమ్ లగేజి కమ్ సిట్టింగ్ కోచ్‌లు ఉంటాయి.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సీతంపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల ఉచ్చులో పడకుండా అవగాహన పెంచుకుని, తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి విద్యార్థులకు సూచించారు. ద్వారకానగర్‌లోని ఓ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై శనివారం అవగాహన కల్పించారు. యువత ఆన్‌లైన్ గేమ్‌లు, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలన్నారు. క్రైమ్ సీఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.





'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్'పై అవగాహన



బ్రోచర్‌ను చూపుతున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తదితరులు

సీతమ్మధార, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జోన్-3 జీవీఎంసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రేరణతో ప్రజలలో పన్నుల చెల్లింపుపై అవగాహన పెంచి, పారదర్శక వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా బ్రోచర్‌ను ప్రదర్శించారు. జోనల్ కమిషనర్ శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏడీఈ సాగర్, డీఈఈ జ్యోతి పాల్గొన్నారు. జీఎస్టీ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల ప్రయోజనాలు తెలియజేశారు. వాణిజ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

రైల్వే న్యూకాలనీలో జీఎస్టీపై ప్రచారం

అక్కయ్యపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 42వ వార్డు రైల్వే న్యూకాలనీలోని వార్డు కార్యాలయం వద్ద జీవీఎంసీ సీవో ధనలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం ఆర్పీలతో జీఎస్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించి కరపత్రాలు ప్రదర్శించారు. టీడీపీ వార్డు అధ్యక్షుడు కన్నం వెంకట రమణారావు, ప్రధాన కార్యదర్శి ముక్కి రామకృష్ణ, నాయకులు ఎంఎల్ఎస్ రావు, ముప్పాళ్ల శ్రీకృష్ణ, శ్రీవేణి, జేకే తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న కెమికల్ కళాశాల విద్యార్థినులు

కంచరపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ పేర్కొన్నారు. కళాశాల్లో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా రోజూ కొంత సమయం పరిసరాల పరిశుభ్రతకు కేటాయిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించారు. పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ కోసం అందరూ భాగస్వాములు కావాలని రమణ పిలుపునిచ్చారు. అధ్యాపకులు దామోదరం, సీహెచ్.జయప్రకాశ్ రెడ్డి, రామాంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం

సీతమ్మధార, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ సేవ కార్యక్రమంలో భాగంగా అందరూ మొక్కలు నాటి పర్యవరణాన్ని కాపాడాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వరరావు, సత్యనారాయణలు కోరారు. గ్రేటర్ విశాఖ 23, 24, వార్డులలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ప్లాస్టిక్ వినియోగించవద్దని ప్రజలకు సూచించారు. శానిటరీ సూపర్‌వైజర్ కోట రమణ, మోహనరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. సీతంపేటలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ ముఖ్య అతిథిగా విచ్చేసి దుర్గాగణపతి ఆలయం వద్ద జీవీఎంసీ సిబ్బంది, కూటమి నాయకులతో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. వీధిలో పలుచోట్ల మొక్కలు నాటారు. డాక్టర్ లంకపల్లి బుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కళాశాల ఆవరణను శుభ్రం చేశారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.దీపక్ చౌదరి, ఎన్ఎస్ఎస్ పీడీ సతీష్ నాయుడు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ముగిసిన స్కూల్ గేమ్స్

అక్కయ్యపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీవోస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయంతి రాధాకుమారి ఆధ్వర్యంలో పాఠశాలలో జరుగుతున్న మండల స్థాయి పోటీలు శనివారంతో ముగిశాయి. వ్యాయామ ఉపాధ్యాయిని, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి ఇన్‌చార్జ్ యూఎన్ రత్నం పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు.

వృత్యంతర శిక్షణతో నైపుణ్యం



శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కంచరపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): వృత్యంతర శిక్షణతో ఉపాధ్యాయులు మరింత నైపుణ్యం పొందవచ్చునని జీవీఎంసీ ఆర్పీపేట పాఠశాల హెచ్ఎం ఎం.రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. క్లస్టర్ స్కూల్స్ ఉపాధ్యాయులకు శనివారం ఆర్పీపేట ఉన్నత పాఠశాల్లో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంబంధ కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నెలనెలా అందిస్తున్న ఆన్‌లైన్ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు మరిన్ని మెలకువలు తెలుసుకుని విద్యార్థులను ఆకట్టుకునేలా బోధించాలన్నారు. వచ్చే నెలలో జరగనున్న సమ్మెటివ్ పరీక్షలకు సిలబస్‌ను సకాలంలో పూర్తిచేసి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్‌కు చెందిన ఏడు పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు శ్రీప్రకాష్ విద్యార్థుల ఎంపిక



డైరెక్టర్ వాసుప్రకాష్‌తో విద్యార్థులు

సీతమ్మధార, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): భారత్ వికాస్ పరిషత్ నిర్వహించిన భారత్ కో జానో క్విజ్ పోటీలలో రాష్ట్ర స్థాయికి శ్రీప్రకాష్ విద్యా నికేతన్‌లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి సి.సాకేత్ శ్రీవిష్ణు, బి.రుత్విక్‌లు జూనియర్ కేటగిరీలో ఎంపికయ్యారు. విశాఖలో బ్రాంచ్ స్థాయిలోనూ, కొవ్వూరులో ప్రాంతీయ స్థాయి పోటీల్లోనూ వీరు సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. నవంబరు 15న హైదరాబాదులో తుది పోటీలు జరుగుతాయి. ఎంపికైన విద్యార్థులకు శ్రీప్రకాష్ విద్యానికేతన్ డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ అభినందించారు.

రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్

ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ

అక్కయ్యపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ తెలిపారు. స్థానిక మౌలానా అబుల్ కలాం ఆజాద్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ మంత్రి మహ్మద్ ఫరూక్ ఆదేశాల మేరకు ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ముతవల్లీలు, నిర్వహణ కమిటీల కోసం వక్ఫ్ రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. వక్ఫ్ రికార్డులు, ఆస్తులు, ఆదాయం నిర్వహణలో పారదర్శకతను పెంచి, మిగిలిన ఆదాయాన్ని ముస్లిం సమాజ సంక్షేమానికి ఎలా ఉపయోగించాలో మార్గనిర్దేశం చేశామన్నారు. ముతవల్లీలు ఆస్తులను ఎలా భద్రపరచాలి? ఆదాయాన్ని ఎలా ఖర్చు చేయాలి? నిధులను ఎలా నిర్వహించాలనే దానిపై అవగాహన కల్పించామన్నారు. ఆన్‌లైన్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తుల సమాచారాన్ని అప్‌లోడ్ చేసే సమయంలో జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సహాయం తీసుకోవాలని ముతవల్లీలు, నిర్వహణ కమిటీలను ఆదేశించామన్నారు. విశాఖపట్నంలోని దర్గా హజరత్ ఇషాక్ అలీ మదీనా సమీపంలో ఉన్న భవనంలో శిక్షణ పొందిన వారికి మిషన్, సర్టిఫికెట్ ఇచ్చి గౌరవంగా బతికేందుకు సహకరించడం ఈ పథకం లక్ష్యమనారు. సమావేశంలో డాక్టర్ రఫియా, ముక్రం, ముజేబీ, మైనార్టీ వెల్ఫేర్ అధికారి సత్యపద్మ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న షేక్ మహ్మద్ అలీ

నవంబరులో ఏపీ హ్యాకథాన్

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సృజనాత్మక ఆవిష్కరణలను రూపొందించే స్టార్టప్ సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించే హ్యాక్ ఏపీ హ్యాకథాన్ కార్యక్రమాన్ని నవంబరు నెలలో విశాఖ వేదికగా నిర్వహిస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం ఇందుకు సంబంధించిన పోస్టరును ఆయన ఆవిష్కరించారు. సీపోఈఈటీ, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. విద్యుత్ రంగానికి సంబంధించిన వాస్తవ సమస్యలకు వినూత్న సాంకేతిక పరిష్కారాలు చూపగల స్టార్టప్ సంస్థలు ఇందులో పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరక్టర్లు డి.చంద్రం, టీవీ సూర్యప్రకాశ్, టి.వనజ, సీజేఎం డి.సుమన్ కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

2 నెలల్లో 70 వేల సూర్యఘర్ యూనిట్లు

... 7వ పేజీ తరువాయి

లక్ష్యం చేరుకోవాలన్నారు. విద్యుత్, గ్రామ సచివాలయాల కార్యదర్శులు ఈ పథకం ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పథకం, వ్యయం, ప్రభుత్వ రాయితీ, తగ్గనున్న విద్యుత్ బిల్లుల వంటి అంశాలను వివరించాలన్నారు. దీనికి సహకరించే గ్రామ, వార్డు కార్యదర్శులకు వెండర్ల ద్వారా ఇన్సెంటివ్‌లు అందిస్తామన్నారు. ఈపీడీసీఎల్ విశాఖ సర్కిల్ ఎస్ఈ శ్యాంబాబు మాట్లాడుతూ, కిలోవాట్‌కు రూ.65 వేలు ఖర్చు అవుతుందని, రూ.30 వేలు రాయితీ లభిస్తుందని, 150 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇంటిపైన గానీ, ఖాళీ స్థలంలో గానీ 10/10 అడుగుల స్థలం సరిపోతుందన్నారు. ఒక్కసారి పెట్టుబడి పెడితే 20 ఏళ్ల వరకూ విద్యుత్ భారం ఉండదన్నారు. జేసీ మయూర్‌అశోక్, జెడ్పీ సీఈఓ నారాయణమూర్తి, జడ్పీలు, తదితరులు పాల్గొన్నారు.

నవంబరులో సర్దార్ పటేల్ వంతెన ప్రారంభం

70 ఏళ్ల పాటు ఈ వంతెనకు ఎటువంటి ఇబ్బంది ఉండదు

వంతెన పనులను పరిశీలించిన గణబాబు

మల్కాపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): డాక్‌యార్డు సమీపంలో దాదాపు నిర్మాణం పూర్తయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ వంతెనను రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వంతెనను పూర్తిగా పరిశీలించారు. నవంబరు మొదటి వారంలో ఈ వంతెనను ప్రారంభించనున్నామన్నారు. వంతెన నిర్మాణానికి పోర్టు యాజమాన్యం రూ.30 కోట్లు ఖర్చు చేసిందని, దాదాపు 70 ఏళ్ల పాటు ఈ వంతెనకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ వంతెనను పూర్తిగా ఆధునిక పద్ధతుల్లో నిర్మించారని, దీనిపై అన్ని రకాల వాహనాలు ప్రయాణాలు సాగించవచ్చని వెల్లడించారు.

నవంబరులో అంతర్జాతీయ సమ్మిట్

నవంబర్‌లో విశాఖలో అంతర్జాతీయ సమ్మిట్ జరగనున్నదని, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో విశాఖ నగరాన్ని ప్రపంచ పటంలో ఉన్నతంగా చూపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పర్యాటక, పారిశ్రామిక, ఐటీ రంగాలను నగరంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు. పోర్టు అధికారులు, డాక్‌యార్డు టీఎన్‌టీయూసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


వంతెనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

శతాబ్ది ఉత్సవాలకు నిధుల కొరత!

... 7వ పేజీ తరువాయి

తెలియడం లేదని పలువురు అధికారులు పేర్కొంటున్నారు. సాధారణంగా శతాబ్ది వేడుకలకు నిర్వహణ ఇంత బడ్జెట్ కావాలన్న ప్రతిపాదనలు పెట్టి ఉంటే ఆ మేరకు ప్రభుత్వ వర్గాలు విడుదల చేస్తాయి. కానీ, అధికారుల నుంచి ప్రతిపాదనలు లేకపోవడంతోనే ప్రభుత్వం కూడా పట్టనట్టు ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

అనుబంధ కాలేజీలు ముందుకు వచ్చినా...

ఏయూ పరిధిలో సుమారు 200 వరకు డిగ్రీ, మరో 60 బీఈడీ, మరో 50 వరకు లా కాలేజీలు ఉన్నాయి. ఆయా కాలేజీల్లో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుండడంతో అనుబంధ కాలేజీలకు చెందిన ప్రతినిధులు కొద్దిరోజులు కిందట వర్సిటీ ఉన్నతాధికారులను కలిశారు. తమ వంతుగా వేడుకలకు అవసరమైన నిధులను అందిస్తామని ముందుకువచ్చారు. అయితే, వర్సిటీ ఉన్నతాధికారులు అందుకు ససేమిరా అనడంతో వారంతా ఆశ్చర్యపోయారు. సాధారణంగా దాతలు, పూర్వ విద్యార్థులు, అనుబంధ కాలేజీల నుంచి నిధులను సమీకరించి పెద్దఎత్తున ఉత్సవాలను నిర్వహించాలని ఎవరైనా భావిస్తారు. అందుకు విరుద్ధంగా అనుబంధ కాలేజీలకు చెందిన ప్రతినిధులు ముందుకు వచ్చి సహకారాన్ని అందిస్తామని చెప్పినా..అధికారులు కాదనడంతో ఏమీ చేయలేక వారంతా వెనుతిరిగారు.

మౌన ముద్రలో ఏఏఏ

ఏయూ పూర్వ విద్యార్థి అయిన గ్రంధి మల్లికార్జున రావు నేతృత్వంలోని ఆంధ్ర యూనివర్సిటీ అలూమ్ని అసోసియేషన్ (ఏఏఏ) గత కొన్నాళ్లుగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించింది. శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏఏఏ తొలుత భారీ ప్రణాళికలను వేసింది. దేశ, విదేశాలకు చెందిన పూర్వ విద్యార్థుల నుంచి భారీగా నిధులు సమీకరించాలని యోచించింది. అవసరమైతే శతాబ్ది వేడుకలకు గుర్తుగా ఏదైనా నిర్మాణం చేపట్టాలని భావించింది. అయితే, వర్సిటీ అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో మిన్నకున్నట్టు తెలిసింది.

ఇప్పుడెలా మరి..

శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వర్సిటీలోని అనేక విభాగాల్లో సెమినార్లు, కాన్ఫరెన్స్‌లు, ఇతర కార్యక్రమాలను నిర్వహించారు. ఒక్కో కాన్ఫరెన్స్ నిర్వహణకు కనీసం రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ప్రాథమికంగా సదరు విభాగాధిపతులు తమకు ఉన్న పరిచయాల అవసరమైనవి సమకూర్చుకున్నారు. నిర్వహణకు అయిన ఖర్చులు ఇవ్వడం లేదంటూ పలువురు విభాగాధిపతులు వాపోతున్నారు. ఇకపోతే, వేడుకల్లో భాగంగా భారీఎత్తున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు వర్సిటీ అధికారులు శ్రీకారం చుట్టారు. అయితే, నిధులు లేకపోవడంతో ఏం చేయాలో తెలియక నిర్వహణ బాధ్యత తీసుకున్నవారు తలలు పట్టుకున్నట్టు తెలిసింది. ఇప్పటికైనా ఏయూ అధికారులు శతాబ్ది వేడుకల నిర్వహణ, ఖర్చులపై దృష్టిసారించి నిధుల సమీకరించుకోవడంపై దృష్టిసారిస్తే బాగుంటుందని సీనియర్ ప్రొఫెసర్లు సూచిస్తున్నారు. ఇప్పటికే ఆరు నెలలు పూర్తయిందని, మిగిలిన ఆరు నెలలైనా వేడుకలు గ్రాండ్‌గా నిర్వహించేలా చూడాలని పూర్వ విద్యార్థులు, విద్యార్థులు కోరుతున్నారు.

CLASSIFIEDS

విద్యార్థుల ప్రాంక్ పైత్యం

భవనం పై నుంచి దూకేస్తున్నట్టు భయపెట్టిన వైనం

మద్దిలపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : యువతపై సోషల్ మీడియా మానియా ఎలా ఉంటుందో తెలియజేసే ఉదంతం ఒకటి నగరంలో శనివారం చోటు చేసుకొంది. యువత రీల్స్, ప్రాంక్ మోజులో పరిస్థితులను గమనించకుండా, పరిణామాలను అంచనా వేయకుండా చేసిన ఓ విన్యాసం అక్కడి వారికి దడ పట్టించింది. చివరకు 'ఇదంతా ఒత్తిదే' అంటూ ఆకతాయి కుర్రకారు చెప్పినా అక్కడి వారు చాలా సేపటి వరకూ నమ్మలేని పరిస్థితి నెలకొంది. వివరాలిలా ఉన్నాయి. మద్దిలపాలెంలోని చైతన్యనగర్ అరవై అడుగుల రోడ్డులో నిర్వహిస్తున్న భీష్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, సైన్స్ కళాశాల అయిదంతస్తుల భవనంపై ఇద్దరు విద్యార్థులు కిందకు దూకే ప్రయత్నం చేశారు. ఆత్మ హత్య చేసుకుంటామంటూ భయపెట్టారు. వారిద్దరినీ చూసిన అక్కడి వారు 'దూకొద్దు దూకొద్దు..' అంటూ కింద నుంచి అరవడం మొదలుపెట్టారు. ఫ్యాకల్టీ, విద్యార్థులు పెద్ద ఎత్తున గుమిగూడి వీడియోలు తీస్తూ ఒకటే హల్‌చల్ చేశారు. అంతలోనే మరో ఇద్దరు విద్యార్థులు నాలుగో అంతస్తుకు చేరుకొని ఐదో అంతస్తు పై నుంచి దూకెస్తామంటూ బెదిరిస్తున్న విద్యార్థులను రక్షిస్తున్నట్టు కలరింగ్ ఇచ్చారు. పై నుంచి దూకేస్తామని అరుస్తున్న యువకులు.. కింద నుంచి 'వద్దు వద్దు..'అంటూ అరుస్తూ ఫోన్లలో వీడియోలు తీస్తున్న విద్యార్థులతో ఆ ప్రాంతమంతా హడలిపోయింది. కొద్ది క్షణాలు అక్కడ ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కాలేదు. స్థానికులు, అటుగా వెళుతున్న వారంతా పనులు మానుకొని నిల్చొని ఏం జరుగుతుందోనని భయాందోళనలకు గురయ్యారు. అంతలో పైన ఉన్న విద్యార్థులు క్రాకర్స్ కాల్చి 'వెల్కమ్ ఫ్రెషర్స్..' అంటూ కిందకు రంగుల పేపర్లు పేల్చారు. ఇదంతా భీష్మ ఇనిస్టిట్యూట్ విద్యార్థుల ప్రాంక్ పైత్యమని తెలిసిన స్థానికులు, ప్రయాణికులు తిట్టిపోశారు. ఆత్మహత్య పేరుతో ప్రాంక్‌లేంటని మండిపడ్డారు. విద్యార్థులకు మంచి చెప్పాల్సిన ఫ్యాకల్టీ సైతం సెల్‌ఫోన్లలతో వీడియోలు తీసి హడవుడి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. పొరపాటున విద్యార్థులు పడిపోతే తల్లిదండ్రుల కడుపుకోత ఎవరు తీర్చుతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి ప్రాణాంతక, ఆకతాయి చర్యలకు పాల్పడకుండా ఇనిస్టిట్యూట్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


భవనం పైనుంచి దూకేస్తామంటూ భయపెడుతున్న విద్యార్థులు

విశాఖ-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దీపావళి రద్దీని దృష్టిలో పెట్టుకుని విశాఖ-చర్లపల్లి మధ్య ఒక ట్రిప్ (రానుపోను) ప్రత్యేక రైలు ప్రవేశపెడుతున్నట్టు అధికారులు తెలిపారు. 08541 నంబర్ గల రైలు ఈ నెల 21న సాయంత్రం 5.30కు విశాఖలో బయలుదేరి మర్నాడు ఉదయం 8 గంటలకు చర్లపల్లి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08542 నంబర్ గల రైలు 22న మధ్యాహ్నం 3.30కు చర్లపల్లిలో బయలుదేరి మర్నాడు ఉదయం 7కు విశాఖ చేరుతుంది. వీటికి 4 జనరల్ సెకండ్ క్లాసు, 11 స్లీపర్, 3 థర్డ్ ఏసీ, 2 సెకండ్ క్లాసు కమ్ లగేజి కమ్ సిట్టింగ్ కోచ్‌లు ఉంటాయి.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సీతంపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల ఉచ్చులో పడకుండా అవగాహన పెంచుకుని, తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి విద్యార్థులకు సూచించారు. ద్వారకానగర్‌లోని ఓ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై శనివారం అవగాహన కల్పించారు. యువత ఆన్‌లైన్ గేమ్‌లు, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలన్నారు. క్రైమ్ సీఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన స్కూల్ గేమ్స్

అక్కయ్యపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీవో స్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయంతి రాధాకుమారి ఆధ్వర్యంలో జరుగుతున్న మండల స్థాయి పోటీలు శనివారం ముగిశాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి ఇన్‌చార్జ్ యూఎన్ రత్నం పర్యవేక్షణలో నిర్వహించిన పోటీల్లో వివిధ పాఠశాలల క్రీడాకారులు పాల్గొని ఆటలు ఆడారు. అనంతరం విజేతలకు ఎంఈవోలు డి.రామారావు, బాలామణి, హెచ్‌ఎం రాధాకుమారి బహుమతులు అందజేశారు.

అనధికార మద్యం అమ్మకాలపై పటిష్ఠ నిఘా




అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

▸▸ అధికారులకు కలెక్టర్ ఆదేశం

మహారాణిపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రామ స్థాయిలో అనధికార మద్యం అమ్మకాలు జరగకుండా పటిష్ఠమైన నిఘా ఉంచాలని కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఎక్సైజ్ శాఖ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, జోనల్ కమిషనర్లతో అక్రమ మద్యం అమ్మకాల గుర్తింపు, నిరోధంపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పలు సూచనలు చేశారు. కిందిస్థాయిలో విధులు నిర్వహించే వీఆర్వోలు, వీఆర్‌ఏలు వార్డులలో ఎక్కడ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయో పసిగట్టి సమాచారం ఇచ్చేలా ఆదేశించాలని, అనధికార మద్యం అమ్మకాల నిరోధానికి గ్రామ, వార్డు కార్యదర్శుల సహకారం తీసుకోవాలన్నారు. ప్రభుత్వం బ్రాండెడ్ మద్యం అమ్మకాలు మాత్రమే చేపడుతుందని, తక్కువ రేటుకు వస్తుందని ఆశపడి నాసిరకం మద్యం తాగవద్దని కలెక్టర్ సూచించారు. అక్రమ మద్యం గుర్తించటానికి ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ తీసుకువచ్చిందని, లేబుల్ స్కాన్ చేస్తే అది ఏ మద్యం దుకాణం నుంచి వచ్చిందో గుర్తించే వీలుంటుందని, ప్రతీ సీసాను స్కాన్ చేసిన తరువాత మాత్రమే విక్రయించాలని ఆదేశించారు. సమావేశంలో జేసీ మయూర్ అశోక్, జెడ్పీ సీఈవో నారాయణమూర్తి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం దృష్టికి కేజీహెచ్ క్యాథల్యాబ్ సేవలు


సీఎం చంద్రబాబుతో లక్ష్మీఆరుష్ సంస్థ ప్రతినిధులు

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ప్రముఖ కార్డియాలజీ సర్వీసెస్ ప్రొవైడర్ లక్ష్మీ ఆరుష్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా కేజీహెచ్ క్యాథలాబ్‌లో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, గడిచిన కొన్నాళ్లుగా అందించిన సేవల గురించి అమరావతిలో సీఎంకు లక్ష్మీ ఆరుష్ హెల్త్ కేర్ ప్రైవేటు లిమిటెడ్, సేఫ్ న్యూటియంట్స్ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్లు లక్ష్మీ సింధూర బొర్రా, సాయికుమార్ పరుచూరి వివరించారు. గుంటూరు, విజయవాడ,విశాఖపట్నంలోని ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లోని కార్డియాలజీ విభాగాల్లో కార్డియాలజిస్టు డాక్టర్ బి.విజయ్ చైతన్య ఆధ్వర్యంలో కార్డియాలజీ వైద్యులు అందిస్తున్న సేవల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రోగులకు అందించే సేవల్లో ఎక్కడా రాజీ పడొద్దని సూచించారు.



ఉత్పాదక రంగానికి కేంద్రం సూపర్ గిఫ్ట్

▸▸ ఎమ్మెల్యే వంశీకృష్ణ


సమావేశంలో మాట్లాడుతున్న దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

మహారాణిపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ స్లాబ్ రేట్లు తగ్గించడం (2.0) సౌర శక్తి, వాయుశక్తి, బయో గ్యాస్ వంటి రంగాలకు పెద్ద ప్రోత్సాహమని దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. పునరుత్పాదక శక్తి పరికరాలపై జీఎస్టీ 12 నుంచి 5 శాతం తగ్గించటం పెద్ద ఊరట అన్నారు. జీవీఎంసీ జోన్-4 కార్యాలయంలో తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో 'సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్'పై శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రం సవరించిన జీఎస్టీ స్లాబ్‌తో విద్యుత్ వినియోగదారులకు అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయని, డబ్బు ఆదా అవుతుందన్నారు. బయో గ్యాస్ యూనిట్ ధరలో రూ.10 వేలు, 5 హెచ్‌పీ సౌర పంపు ధరలో రూ.29 వేలు ఆదా అవుతాయని పేర్కొన్నారు. ప్రతీ గృహ వినియోగదారుడు పీఎం సూర్యఘర్ లబ్ధి పొందాలని, రూఫ్‌టాప్‌లపై సౌరశక్తి పలకలు ఏర్పాటు చేసుకోవటం ద్వారా జీరో బిల్లు పొందటమే కాకుండా పర్యావరణ హితమైన పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించటానికి, నగర ంలో కాలుష్యం తగ్గించటానికి కారకులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు పి. శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ మల్లయ్యనాయుడు, కార్పొరేటర్లు, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా హరేరామ హరేకృష్ణ ఏకాహం


మహామంత్రాన్ని జపిస్తున్న గాయకులు


మహారాణిపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): 'హరే రామ హరే కృష్ణ' మహామంత్రం 24 గంటల పాటు ఏకాహం నిర్వహించారు. వన్‌టౌన్ చెంగలరావుపేటలోని కోదండరామ ఆలయంలో కార్యనిర్వాహక అధికారి ఎం.నీలిమ సహకారంతో రాగమయ సాంస్కృతిక సంగీత సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. గంటి అభినయ జ్యోతి ప్రజ్వలన చేసి ఏకాహం ప్రారంభించారు. అనంతరం కందర్ప రాధ, జి.అభినయలు హరే రామ హరేకృష్ణ మహా మంత్రాన్ని 24 గంటల పాటు ఏకాహంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త ఎంపీ రాజశేఖర్, కొణతాల రాజు, విజయ రమణి, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కల్పనపై చర్చకు రండి

▸▸ వైసీపీ నేత అమర్‌నాథ్‌కు గండి బాబ్జి సవాల్


మాట్లాడుతున్న గండి బాబ్జి

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఏ ప్రభుత్వ హయాంలో ఎంతమందికి ఉద్యోగాలు కల్పించామన్న అంశంపై బహిరంగ చర్చకు రావాలని మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్‌కు టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి సవాల్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీ రంగంపై అవగాహన లేని అమర్‌నాథ్ ఐటీ మంత్రిగా పనిచేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంలో ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్‌ను విమర్శించే స్థాయి అమర్‌నాథ్‌కు లేదన్నారు. లోకేశ్ ప్రభుత్వ అధికారులను తీసుకుని ఐటీ కంపెనీలకు సందర్శించి, సంబంధిత ప్రతినిధులతో చర్చించి రాష్ట్రానికి కంపెనీలను తీసుకువస్తున్నారన్నారు. గూగుల్ డేటా సెంటర్‌పై అవగాహన లేకుండా గుడివాడ మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై భారీ స్థాయిలో విదేశీ పెట్టుబడులు వస్తున్న నేపథ్యంలో ప్రముఖ మీడియా సంస్థలు విశాఖపట్నాన్ని చైనాలో షెన్‌జెన్ సిటీతో పోల్చుతూ కథనాలు ప్రచురించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ఐటీ శాఖామంత్రిగా పని చేసిన అమర్‌నాథ్ ఏ ఏ పరిశ్రమలు తీసుకువచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. అమర్‌నాథ్‌కు రాజకీయ భిక్ష పెట్టింది తెలుగుదేశం పార్టీయేనన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. గాలి కబుర్లు చెప్పే అమర్‌నాథ్ నోరు అదుపులో పెట్టుకోవాలని గండి బాబ్జి హెచ్చరించారు.



వృత్యంతర శిక్షణతో నైపుణ్యం


శిక్షణలో పాల్గొన్న అధ్యాపకులు

కంచరపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): వృత్యంతర శిక్షణతో ఉపాధ్యాయులు మరింత నైపుణ్యం పొందవచ్చునని జీవీఎంసీ ఆర్పీపేట పాఠశాల హెచ్‌ఎం ఎం.రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. క్లస్టర్ స్కూల్స్ ఉపాధ్యాయులకు శనివారం ఆర్పీపేట ఉన్నత పాఠశాల్లో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంబంధ కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నెలనెలా అందిస్తున్న ఆన్‌లైన్ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు మరిన్ని మెలకువలు తెలుసుకుని విద్యార్థులను ఆకట్టుకునేలా బోధించాలన్నారు. వచ్చే నెలలో జరగనున్న సమ్మెటివ్ పరీక్షలకు సిలబస్‌ను సకాలంలో పూర్తిచేసి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్‌కు చెందిన ఏడు పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత దీపావళి మేలు


గ్రీన్‌క్లైమేట్ వ్యవస్థాపకుడు జేవీ రత్నంను సత్కరిస్తున్న బ్రహ్మకుమారీల ప్రతినిధి రామేశ్వరి తదితరులు

డాబాగార్డెన్స్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దీపం పరబ్రహ్మ స్వరూపమని, సర్వ మానవాళి జీవితాల్లో దీపావళి పండుగ వెలుగులు నింపాలని ప్రజాపిత బ్రహ్మకుమారీల ప్రతినిధి బీకే కామేశ్వరి అన్నారు. శనివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురాణేతిహాసాల నుంచి కూడా దీపావళి ప్రజల జీవన విధానంతో ముడిపడి ఉన్న పండుగ అన్నారు. గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపకుడు జేవీ రత్నం మాట్లాడుతూ ప్రజలంతా కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలన్నారు. ఇదే విషయమై ఎన్నో ఏళ్లుగా ప్రజలకు అవగాహన కలిగిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, బ్రహ్మకుమారీల ప్రతినిధి బీకే కామేశ్వరి, అన్వేష్, గంట్ల శ్రీనుబాబు, ఆర్.నాగరాజు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీబీఎం ప్రైమరీ స్కూల్ పునఃప్రారంభం


విద్యార్థులతో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, కార్పొరేటర్ వీరారావు తదితరులు

దొండపర్తి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 27వ వార్డు దొండపర్తిలో రూ.18 లక్షల వ్యయంతో మరమ్మతులు చేసిన సీబీఎం జీవీఎంసీ ప్రైమరీ స్కూల్‌ను కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జితో కలిసి దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శనివారం పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం వార్డు పర్యటనలో భాగంగా ఈ పాఠశాలను సందర్శించినప్పుడు పూర్తిగా అధ్వానంగా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడేవారన్నారు. పరిస్థితిని కార్పొరేటర్ వీరారావు తనకు వివరించారన్నారు. వెంటనే రూ.18 లక్షలతో ఈ పాఠశాల భవనాన్ని ఆధునికీకరించినట్లు చెప్పారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు డి.రామారావు, బాలామణి, కూటమి నాయకులు ప్రకాశ్‌రెడ్డి, గుండు సురేష్‌బాబు, అల్లూరి సత్యనారాయణరెడ్డి, కారాల మహేష్, లక్ష్మీ శివప్రసాద్, గురునాథరావు, హెచ్‌ఎం నిర్మల, స్కూల్ కమిటీ చైర్‌పర్సన్ రాములమ్మ, ఉపాధ్యాయిని మాధవి తదితరులు పాల్గొన్నారు.



క్విజ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

సీతమ్మధార, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): భారత్ వికాస్ పరిషత్ నిర్వహించిన భారత్ కో జానో క్విజ్ పోటీలలో రాష్ట్ర స్థాయికి శ్రీప్రకాష్ విద్యా నికేతన్‌లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి సి.సాకేత్ శ్రీవిష్ణు, బి.రుత్విక్‌లు జూనియర్ కేటగిరీలో ఎంపికయ్యారు. విశాఖలో బ్రాంచ్ స్థాయి, కొవ్వూరులో ప్రాంతీయ స్థాయి పోటీల్లో వీరు సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. నవంబరు 15న హైదరాబాదులో తుది పోటీలు జరుగుతాయి. విద్యార్థులను శ్రీప్రకాష్ డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ అభినందించారు.



'సూపర్ జీఎస్టీ'పై అవగాహన


బ్రోచర్‌ను చూపుతున్న ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తదితరులు

సీతమ్మధార, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జోన్-3 జీవీఎంసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రేరణతో ప్రజలలో పన్నుల చెల్లింపుపై అవగాహన పెంచి, పారదర్శక వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా బ్రోచర్‌ను ప్రదర్శించారు. జోనల్ కమిషనర్ శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏడీఈ సాగర్, డీఈఈ జ్యోతి పాల్గొన్నారు. జీఎస్టీ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల ప్రయోజనాలు తెలియజేశారు. వాణిజ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

రైల్వే న్యూకాలనీలో జీఎస్టీపై ప్రచారం

అక్కయ్యపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 42వ వార్డు రైల్వేన్యూకాలనీలోని వార్డు కార్యాలయం వద్ద జీవీఎంసీ సీవో ధనలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం ఆర్పీలతో జీఎస్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించి కరపత్రాలు ప్రదర్శించారు. టీడీపీ వార్డు అధ్యక్షుడు కన్నం వెంకట రమణారావు, ప్రధాన కార్యదర్శి ముక్కి రామకృష్ణ, నాయకులు ఎంఎల్‌ఎన్ రావు, ముప్పాళ్ల శ్రీకృష్ణ, శ్రీవేణి, జేకే తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత


కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలలో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

కంచరపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ పేర్కొన్నారు. కళాశాల్లో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా రోజూ కొంత సమయం పరిసరాల పరిశుభ్రతకు కేటాయిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించారు. పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ కోసం అందరూ భాగస్వాములు కావాలని రమణ పిలుపునిచ్చారు. అధ్యాపకులు దామోదరం, సీహెచ్.జయప్రకాశ్ రెడ్డి, రామాంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచే చర్యలు విడనాడాలి

▸▸ డీఎస్‌ఎంఎం అఖిల భారత అధ్యక్షుడు ఎంపీ రాధాకృష్ణన్


సదస్సులో ప్రసంగిస్తున్న డీఎస్‌ఎంఎం అఖిల భారత అధ్యక్షుడు రాధాకృష్ణన్

డాబాగార్డెన్స్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో ఏలుబడిలో ఉన్న బీజేపీ, ఆ పార్టీ మిత్రులుగా ఉన్న రాజకీయ పార్టీలు కలిసి ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచే చర్యలు తక్షణమే విడనాడాలని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని లోక్‌సభలో సీపీఎం ఫ్లోర్ లీడర్, దళిత్ సోషన్‌ముక్తి మంచ్ అఖిల భారత అధ్యక్షుడు రాధాకృష్ణన్ డిమాండ్ చేశారు. శనివారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో 'ప్రభుత్వ రంగం-సామాజిక న్యాయం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలు భారత ఆర్థిక వ్యవస్థకు జీవనాడిగా పనిచేశాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు బలంగా ఉండటం వలనే దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలు, దివ్యాంగులు, బడుగు, బలహీనవర్గాలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయని గుర్తుచేశారు. 25 ఏళ్లుగా అమలవుతున్న సరళీకరణ విధానాల మూలంగా నవరత్నాలుగా ఉన్న పరిశ్రమలను సైతం కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేయడానికి పాలకవర్గాలు పూనుకున్నాయన్నారు. ఏపీలో విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను సైతం మోదీ ప్రభుత్వం నూటికి నూరుశాతం అమ్మేస్తామని ప్రకటించిన నాటి నుంచే ఇక్కడ ప్రజలు, కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించడంతో నాలుగేళ్లుగా ప్రైవేటీకరణ చేయలేకపోయిందన్నారు. ఈ సదస్సుకు సీఐటీయూ కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎ.మాల్యాద్రి, డీఎస్‌ఎంఎం అఖిల భారత కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్

ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ


మాట్లాడుతున్న షేక్ మహ్మద్ అలీ

అక్కయ్యపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ తెలిపారు. స్థానిక మౌలానా అబుల్ కలాం ఆజాద్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ మంత్రి మహ్మద్ ఫరూక్ ఆదేశాల మేరకు ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ముతవల్లీలు, నిర్వహణ కమిటీల కోసం వక్ఫ్ రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. వక్ఫ్ రికార్డులు, ఆస్తులు, ఆదాయం నిర్వహణలో పారదర్శకతను పెంచి, మిగిలిన ఆదాయాన్ని ముస్లిం సమాజ సంక్షేమానికి ఎలా ఉపయోగించాలో మార్గనిర్దేశం చేశామన్నారు. ముతవల్లీలు ఆస్తులను ఎలా భద్రపరచాలి? ఆదాయాన్ని ఎలా ఖర్చు చేయాలి? నిధులను ఎలా నిర్వహించాలనే దానిపై అవగాహన కల్పించామన్నారు. ఆన్‌లైన్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తుల సమాచారాన్ని అప్‌లోడ్ చేసే సమయంలో జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సహాయం తీసుకోవాలని ముతవల్లీలు, నిర్వహణ కమిటీలను ఆదేశించామన్నారు. విశాఖపట్నంలోని దర్గా హజరత్ ఇషాక్ అలీ మదీనా సమీపంలో ఉన్న భవనంలో శిక్షణ పొందిన వారికి మిషన్, సర్టిఫికెట్ ఇచ్చి గౌరవంగా బతికేందుకు సహకరించడం ఈ పథకం లక్ష్యమనారు. సమావేశంలో డాక్టర్ రఫియా, ముక్రం, ముజేబి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి సత్యపద్మ పాల్గొన్నారు.

నవంబరులో ఏపీ హ్యాకథాన్

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సృజనాత్మక ఆవిష్కరణలను రూపొందించే స్టార్టప్ సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించే హ్యాక్ ఏపీ హ్యాకథాన్ కార్యక్రమాన్ని నవంబరు నెలలో విశాఖ వేదికగా నిర్వహిస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం ఇందుకు సంబంధించిన పోస్టరును ఆయన ఆవిష్కరించారు. సీపోఈఈటీ, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. విద్యుత్ రంగానికి సంబంధించిన వాస్తవ సమస్యలకు వినూత్న సాంకేతిక పరిష్కారాలు చూపగల స్టార్టప్ సంస్థలు ఇందులో పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరక్టర్లు డి.చంద్రం, టీవీ సూర్యప్రకాశ్, టి.వనజ, సీజీఎం డి.సుమన్ కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

2 నెలల్లో 70 వేల సూర్యఘర్ యూనిట్లు

... 7వ పేజీ తరువాయి

లక్ష్యం చేరుకోవాలన్నారు. విద్యుత్, గ్రామ సచివాలయాల కార్యదర్శులు ఈ పథకం ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పథకం, వ్యయం, ప్రభుత్వ రాయితీ, తగ్గనున్న విద్యుత్ బిల్లుల వంటి అంశాలను వివరించాలన్నారు. దీనికి సహకరించే గ్రామ, వార్డు కార్యదర్శులకు వెండర్ల ద్వారా ఇన్సెంటివ్‌లు అందిస్తామన్నారు. ఈపీడీసీఎల్ విశాఖ సర్కిల్ ఎస్ఈ శ్యాంబాబు మాట్లాడుతూ, కిలోవాట్‌కు రూ.65 వేలు ఖర్చు అవుతుందని, రూ.30 వేలు రాయితీ లభిస్తుందని, 150 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇంటిపైన గానీ, ఖాళీ స్థలంలో గానీ 10/10 అడుగుల స్థలం సరిపోతుందన్నారు. ఒక్కసారి పెట్టుబడి పెడితే 20 ఏళ్ల వరకూ విద్యుత్ భారం ఉండదన్నారు. జేసీ మయూర్‌అశోక్, జెడ్పీ సీఈఓ నారాయణమూర్తి, జడ్పీలు, తదితరులు పాల్గొన్నారు.



నవంబరులో సర్దార్ పటేల్ వంతెన ప్రారంభం

70 ఏళ్ల పాటు ఈ వంతెనకు ఎటువంటి ఇబ్బంది ఉండదు

వంతెన పనులను పరిశీలించిన గణబాబు


వంతెనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

మల్కాపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): డాక్‌యార్డు సమీపంలో దాదాపు నిర్మాణం పూర్తయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ వంతెనను రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వంతెనను పూర్తిగా పరిశీలించారు. నవంబరు మొదటి వారంలో ఈ వంతెనను ప్రారంభించనున్నామన్నారు. వంతెన నిర్మాణానికి పోర్టు యాజమాన్యం రూ.30 కోట్లు ఖర్చు చేసిందని, దాదాపు 70 ఏళ్ల పాటు ఈ వంతెనకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ వంతెనను పూర్తిగా ఆధునిక పద్ధతుల్లో నిర్మించారని, దీనిపై అన్ని రకాల వాహనాలు ప్రయాణాలు సాగించవచ్చని వెల్లడించారు.

నవంబరులో అంతర్జాతీయ సమ్మిట్

నవంబర్‌లో విశాఖలో అంతర్జాతీయ సమ్మిట్ జరగనున్నదని, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో విశాఖ నగరాన్ని ప్రపంచ పటంలో ఉన్నతంగా చూపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పర్యాటక, పారిశ్రామిక, ఐటీ రంగాలను నగరంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు. పోర్టు అధికారులు, డాక్‌యార్డు టీఎన్‌టీయూసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



శతాబ్ది ఉత్సవాలకు నిధుల కొరత!

... 7వ పేజీ తరువాయి

తెలియడం లేదని పలువురు అధికారులు పేర్కొంటున్నారు. సాధారణంగా శతాబ్ది వేడుకలకు నిర్వహణ ఇంత బడ్జెట్ కావాలన్న ప్రతిపాదనలు పెట్టి ఉంటే ఆ మేరకు ప్రభుత్వ వర్గాలు విడుదల చేస్తాయి. కానీ, అధికారుల నుంచి ప్రతిపాదనలు లేకపోవడంతోనే ప్రభుత్వం కూడా పట్టనట్టు ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

అనుబంధ కాలేజీలు ముందుకు వచ్చినా...

ఏయూ పరిధిలో సుమారు 200 వరకు డిగ్రీ, మరో 60 బీఈడీ, మరో 50 వరకు లా కాలేజీలు ఉన్నాయి. ఆయా కాలేజీల్లో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుండడంతో అనుబంధ కాలేజీలకు చెందిన ప్రతినిధులు కొద్దిరోజులు కిందట వర్సిటీ ఉన్నతాధికారులను కలిశారు. తమ వంతుగా వేడుకలకు అవసరమైన నిధులను అందిస్తామని ముందుకువచ్చారు. అయితే, వర్సిటీ ఉన్నతాధికారులు అందుకు ససేమిరా అనడంతో వారంతా ఆశ్చర్యపోయారు. సాధారణంగా దాతలు, పూర్వ విద్యార్థులు, అనుబంధ కాలేజీల నుంచి నిధులను సమీకరించి పెద్దఎత్తున ఉత్సవాలను నిర్వహించాలని ఎవరైనా భావిస్తారు. అందుకు విరుద్ధంగా అనుబంధ కాలేజీలకు చెందిన ప్రతినిధులు ముందుకు వచ్చి సహకారాన్ని అందిస్తామని చెప్పినా..అధికారులు కాదనడంతో ఏమీ చేయలేక వారంతా వెనుతిరిగారు.

మౌన ముద్రలో ఏఏఏ

ఏయూ పూర్వ విద్యార్థి అయిన గ్రంథి మల్లికార్జున రావు నేతృత్వంలోని ఆంధ్ర యూనివర్సిటీ అలూమ్నీ అసోసియేషన్ (ఏఏఏ) గత కొన్నాళ్లుగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించింది. శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏఏఏ తొలుత భారీ ప్రణాళికలను వేసింది. దేశ, విదేశాలకు చెందిన పూర్వ విద్యార్థుల నుంచి భారీగా నిధులు సమీకరించాలని యోచించింది. అవసరమైతే శతాబ్ది వేడుకలకు గుర్తుగా ఏదైనా నిర్మాణం చేపట్టాలని భావించింది. అయితే, వర్సిటీ అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో మిన్నకున్నట్టు తెలిసింది.

ఇప్పుడెలా మరి..

శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వర్సిటీలోని అనేక విభాగాల్లో సెమినార్లు, కాన్ఫరెన్స్‌లు, ఇతర కార్యక్రమాలను నిర్వహించారు. ఒక్కో కాన్ఫరెన్స్ నిర్వహణకు కనీసం రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ప్రాథమికంగా సదరు విభాగాధిపతులు తమకు ఉన్న పరిచయాల అవసరమైనవి సమకూర్చుకున్నారు. నిర్వహణకు అయిన ఖర్చులు ఇవ్వడం లేదంటూ పలువురు విభాగాధిపతులు వాపోతున్నారు. ఇకపోతే, వేడుకల్లో భాగంగా భారీఎత్తున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు వర్సిటీ అధికారులు శ్రీకారం చుట్టారు. అయితే, నిధులు లేకపోవడంతో ఏం చేయాలో తెలియక నిర్వహణ బాధ్యత తీసుకున్నవారు తలలు పట్టుకున్నట్టు తెలిసింది. ఇప్పటికైనా ఏయూ అధికారులు శతాబ్ది వేడుకల నిర్వహణ, ఖర్చులపై దృష్టి సారించి నిధుల సమీకరించుకోవడంపై దృష్టిసారిస్తే బాగుంటుందని సీనియర్ ప్రొఫెసర్లు సూచిస్తున్నారు. ఇప్పటికే ఆరు నెలలు పూర్తయిందని, మిగిలిన ఆరు నెలలైనా వేడుకలు గ్రాండ్‌గా నిర్వహించేలా చూడాలని పూర్వ విద్యార్థులు, విద్యార్థులు కోరుతున్నారు.

విద్యార్థుల ప్రాంక్ పైత్యం

భవనం పై నుంచి దూకేస్తున్నట్టు భయపెట్టిన వైనం


భవనం పైనుంచి దూకేస్తామంటూ భయపెడుతున్న విద్యార్థులు

మద్దిలపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : యువతపై సోషల్ మీడియా మానియా ఎలా ఉంటుందో తెలియజేసే ఉదంతం ఒకటి నగరంలో శనివారం చోటు చేసుకొంది. యువత రీల్స్, ప్రాంక్ మోజులో పరిస్థితులను గమనించకుండా, పరిణామాలను అంచనా వేయకుండా చేసిన ఓ విన్యాసం అక్కడి వారికి దడ పట్టించింది. చివరకు 'ఇదంతా ఒత్తిదే' అంటూ ఆకతాయి కుర్రకారు చెప్పినా అక్కడి వారు చాలా సేపటి వరకూ నమ్మలేని పరిస్థితి నెలకొంది. వివరాలిలా ఉన్నాయి. మద్దిలపాలెంలోని చైతన్యనగర్ అరవై అడుగుల రోడ్డులో నిర్వహిస్తున్న భీష్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, సైన్స్ కళాశాల అయిదంతస్తుల భవనంపై ఇద్దరు విద్యార్థులు కిందకు దూకే ప్రయత్నం చేశారు. ఆత్మ హత్య చేసుకుంటామంటూ భయపెట్టారు. వారిద్దరినీ చూసిన అక్కడి వారు 'దూకొద్దు దూకొద్దు..' అంటూ కింద నుంచి అరవడం మొదలుపెట్టారు. ఫ్యాకల్టీ, విద్యార్థులు పెద్దఎత్తున గుమిగూడి వీడియోలు తీస్తూ ఒకటే హల్‌చల్ చేశారు. అంతలోనే మరో ఇద్దరు విద్యార్థులు నాలుగో అంతస్థుకు చేరుకొని ఐదో అంతస్థు పై నుంచి దూకెస్తామంటూ బెదిరిస్తున్న విద్యార్థులను రక్షిస్తున్నట్టు కలరింగ్ ఇచ్చారు. పై నుంచి దూకేస్తామని అరుస్తున్న యువకులు.. కింద నుంచి 'వద్దు వద్దూ..'అంటూ అరుస్తూ ఫోన్లలో వీడియోలు తీస్తున్న విద్యార్థులతో ఆ ప్రాంతమంతా హడలిపోయింది. కొద్ది క్షణాలు అక్కడ ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కాలేదు. స్థానికులు, అటుగా వెళుతున్న వారంతా పనులు మానుకొని నిల్చొని ఏం జరుగుతుందోనని భయాందోళనలకు గురయ్యారు. అంతలో పైన ఉన్న విద్యార్థులు క్రాకర్స్ కాల్చి 'వెల్కమ్ ఫ్రెషర్స్..' అంటూ కిందకు రంగుల పేపర్లు పేల్చారు. ఇదంతా భీష్మ ఇనిస్టిట్యూట్ విద్యార్థుల ప్రాంక్ పైత్యమని తెలిసిన స్థానికులు, ప్రయాణికులు తిట్టిపోశారు. ఆత్మ హత్య పేరుతో ప్రాంక్‌లేంటని మండిపడ్డారు. విద్యార్థులకు మంచి చెప్పాల్సిన ఫ్యాకల్టీ సైతం సెల్‌ఫోన్లలతో వీడియోలు తీసి హడావుడి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. పొరపాటున విద్యార్థులు పడిపోతే తల్లిదండ్రుల కడుపుకోత ఎవరు తీర్చుతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి ప్రాణాంతక, ఆకతాయి చర్యలకు పాల్పడకుండా ఇనిస్టిట్యూట్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విశాఖ-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దీపావళి రద్దీని దృష్టిలో పెట్టుకుని విశాఖ-చర్లపల్లి మధ్య ఒక ట్రిప్ (రానుపోను) ప్రత్యేక రైలు ప్రవేశపెడుతున్నట్టు అధికారులు తెలిపారు. 08541 నంబర్ గల రైలు ఈ నెల 21న సాయంత్రం 5.30కు విశాఖలో బయలుదేరి మర్నాడు ఉదయం 8 గంటలకు చర్లపల్లి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08542 నంబర్ గల రైలు 22న మధ్యాహ్నం 3.30కు చర్లపల్లిలో బయలుదేరి మర్నాడు ఉదయం 7కు విశాఖ చేరుతుంది. వీటికి 4 జనరల్ సెకండ్ క్లాసు, 11 స్లీపర్, 3 థర్డ్ ఏసీ, 2 సెకండ్ క్లాసు కమ్ లగేజి కమ్ సిట్టింగ్ కోచ్‌లు ఉంటాయి.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సీతంపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల ఉచ్చులో పడకుండా అవగాహన పెంచుకుని, తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి విద్యార్థులకు సూచించారు. ద్వారకానగర్‌లోని ఓ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై శనివారం అవగాహన కల్పించారు. యువత ఆన్‌లైన్ గేమ్‌లు, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలన్నారు. క్రైమ్ సీఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



బాణసంచా విక్రయాలు ప్రారంభం


బంక్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలు

గోపాలపట్నం, అక్టోబరు 18(ఆంధ్ర జ్యోతి): దీపావళి పండుగ సందర్భంగా స్థానిక బంకు కూడలిలో ఏర్పాటు చేసిన బాణసంచా విక్రయకేంద్రాల వద్ద సందడి నెలకొన్నది. బాణసంచా విక్రయానికి అనుమతులు లభించడంతో విక్రయ కేంద్రాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా 36 స్టాళ్ల ను ఏర్పాటు చేసి బాణసంచా సామగ్రి ని విక్రయిస్తున్నారు. బంకు కూడలి కేంద్రంగా ఏటా సుమారు రూ.60 లక్షలకు పైగా బాణసంచా విక్రయాలు జరుగుతాయి. అయితే సమీప ప్రాంతా ల్లో కూడా కొన్నేళ్ల నుంచి బాణసంచా స్టాళ్లను ఏర్పాటు చేయడంతో బంక్ కూడలిలో విక్రయ కేంద్రాలు కాస్త తగ్గుముఖం పట్టాయి. ఇదలా ఉంటే అక్టోబ రు నెల లోనే దసరా, దీపావళి పండుగలు రావడం వల్ల కొనుగోలుదారులపై కాస్త ఆర్థిక భారం పడే అవకాశం ఉన్న దని పలువురు విక్రయదారులు అభిప్రాయపడుతున్నారు. దీంతో పాటు బాణసంచా ధరలు ఏటా పెరుగుతున్నాయి. ఈ తరుణంలో విక్రయాలు ఎలా ఉంటాయని వర్తకులు ఆలోచిస్తున్నారు.

నిత్యావసర సరకుల పంపిణీ

గోపాలపట్నం, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): స్థానిక లక్ష్మీనగర్‌లో ఇటీవల మృతి చెందిన జడ్పీ హైస్కూల్ 1990-91 బ్యాచ్ పూర్వ విద్యార్థి లక్ష్మణరావు కుటుంబానికి తోటి విద్యార్థులు ఆర్థిక సాయం, నిత్యావసర సరకులు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సేకరించిన రూ.30 వేలు నగదుతో పాటు నిత్యావసర సరకులను పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు చేతుల మీదుగా లక్ష్మణరావు కుటుంబ సభ్యులకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను గణబాబు అభినందించారు.





డీహెచ్‌పీఎస్ గోడపత్రిక ఆవిష్కరణ

మల్కాపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు జేవీ ప్రభాకర్ మల్కాపురంలో శనివారం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల నిర్మూలన, సామాజిక న్యాయం, దళితుల ఐక్యత, మానవీయ హక్కుల సాధన అంశాలను ప్రభుత్వాలు పటిష్ఠంగా నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సింధియా, అక్టోబర్ 18 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 63వ వార్డు క్రాంతీనగర్‌లో అభివృద్ధి పనులకు కార్పొరేటర్ గల్లా చిన్నా శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతన్నాయని, ప్రస్తుతం కాంత్రీనగర్‌లో సుమారు రూ.12 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, రహదారులు, కొండవాలు ప్రాంతంలో మెట్ల నిర్మాణం వంటి పనులకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు జెర్రిపోతుల నర్సింగరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బాణసంచా సామగ్రి పట్టివేత

మల్కాపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నగర సీపీ శంకబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు మల్కాపురం పోలీసులు శనివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాపురం మార్కెట్ ప్రాంతలో ఓ ఇంట్లో అనుమతిలేని బాణసంచాను విక్రయిస్తున్న పిల్లా ప్రసాద్, మురుపిల్ల శశికుమార్ అనే ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేశారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ గొలగాని అప్పారావు తెలిపారు.



































రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్

ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ

అక్కయ్యపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు రికా ర్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ తెలిపారు. స్థానిక మౌలానా అబుల్ కలాం ఆజాద్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ మంత్రి మహ్మద్ ఫరూక్ ఆదేశాల మేరకు ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ముతవల్లీలు, నిర్వహణ కమిటీల కోసం వక్ఫ్ రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. వక్ఫ్ రికార్డులు, ఆస్తులు, ఆదాయం నిర్వహణలో పారదర్శకతను పెంచి, మిగిలిన ఆదాయాన్ని ముస్లిం సమాజ సంక్షేమానికి ఎలా ఉపయోగించాలో మార్గనిర్దేశం చేశామన్నారు. ముతవల్లీలు ఆస్తులను ఎలా భద్రపరచాలి? ఆదాయాన్ని ఎలా ఖర్చు చేయాలి? నిధులను ఎలా నిర్వహించాలనే దానిపై అవగాహన కల్పించామన్నారు. ఆన్‌లైన్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తుల సమాచారాన్ని అప్‌లోడ్ చేసే సమయంలో జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సహాయం తీసుకోవాలని ముతవల్లీలు, నిర్వహణ కమిటీలను ఆదేశించామన్నారు. విశాఖపట్నంలోని దర్గా హజరత్ ఇషాక్ అలీ మదీనా సమీపంలో ఉన్న భవనంలో శిక్షణ పొందిన వారికి మిషన్, సర్టిఫికెట్ ఇచ్చి గౌరవంగా బతికేందుకు సహకరించడం ఈ పథకం లక్ష్యమనారు. సమావేశంలో డాక్టర్ రఫియా, ముక్రం, ముజీబి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి సత్యపద్మ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న షేక్ మహ్మద్ అలీ

నవంబరులో ఏపీ హ్యాకథాన్

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సృజనాత్మక ఆవిష్కరణలను రూపొందించే స్టార్టప్ సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించే హ్యాక్ ఏపీ హ్యాకథాన్ కార్యక్రమాన్ని నవంబరు నెలలో విశాఖ వేదికగా నిర్వహిస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం ఇందుకు సంబంధించిన పోస్టరును ఆయన ఆవిష్కరించారు. సీవోఈఈటీ, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. విద్యుత్ రంగానికి సంబంధించిన వాస్తవ సమస్యలకు వినూత్న సాంకేతిక పరిష్కారాలు చూపగల స్టార్టప్ సంస్థలు ఇందులో పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరక్టర్లు డి.చంద్రం, టీవీ సూర్యప్రకాశ్, టి.వనజ, సీజేఎం డి.సుమన్ కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

2 నెలల్లో 70 వేల సూర్యఘర్ యూనిట్లు

... 7వ పేజీ తరువాయి

లక్ష్యం చేరుకోవాలన్నారు. విద్యుత్, గ్రామ సచివాలయాల కార్యదర్శులు ఈ పథకం ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పథకం, వ్యయం, ప్రభుత్వ రాయితీ, తగ్గనున్న విద్యుత్ బిల్లుల వంటి అంశాలను వివరించాలన్నారు. దీనికి సహకరించే గ్రామ, వార్డు కార్యదర్శులకు వెండర్ల ద్వారా ఇన్సెంటివ్‌లు అందిస్తామన్నారు. ఈపీడీసీఎల్ విశాఖ సర్కిల్ ఎస్ఈ శ్యాంబాబు మాట్లాడుతూ, కిలోవాట్‌కు రూ.65 వేలు ఖర్చు అవుతుందని, రూ.30 వేలు రాయితీ లభిస్తుందని, 150 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇంటి పైన గానీ, ఖాళీ స్థలంలో గానీ 10/10 అడుగుల స్థలం సరిపోతుందన్నారు. ఒక్కసారి పెట్టుబడి పెడితే 20 ఏళ్ల వరకూ విద్యుత్ భారం ఉండదన్నారు. జేసీ మయూర్‌అశోక్, జెడ్పీ సీఈఓ నారాయణమూర్తి, జడ్జీలు, తదితరులు పాల్గొన్నారు.

నవంబరులో సర్దార్ పటేల్ వంతెన ప్రారంభం

70 ఏళ్ల పాటు ఈ వంతెనకు ఎటువంటి ఇబ్బంది ఉండదు

మల్కాపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): డాక్‌యార్డు సమీపంలో దాదాపు నిర్మాణం పూర్తయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ వంతెనను రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వంతెనను పూర్తిగా పరిశీలించారు. నవంబరు మొదటి వారంలో ఈ వంతెనను ప్రారంభించనున్నామన్నారు. వంతెన నిర్మాణానికి పోర్టు యాజమాన్యం రూ.30 కోట్లు ఖర్చు చేసిందని, దాదాపు 70 ఏళ్ల పాటు ఈ వంతెనకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ వంతెనను పూర్తిగా ఆధునిక పద్ధతుల్లో నిర్మించారని, దీనిపై అన్ని రకాల వాహనాలు ప్రయాణాలు సాగించవచ్చని వెల్లడించారు.

నవంబరులో అంతర్జాతీయ సమ్మిట్

నవంబర్‌లో విశాఖలో అంతర్జాతీయ సమ్మిట్ జరగనున్నదని, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో విశాఖ నగరాన్ని ప్రపంచ పటంలో ఉన్నతంగా చూపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పర్యాటక, పారిశ్రామిక, ఐటీ రంగాలను నగరంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు. పోర్టు అధికారులు, డాక్‌యార్డు టీఎన్‌టీయూసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వంతెన పనులను పరిశీలించిన గణబాబు


వంతెనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

శతాబ్ది ఉత్సవాలకు నిధుల కొరత!

... 7వ పేజీ తరువాయి

తెలియడం లేదని పలువురు అధికారులు పేర్కొంటున్నారు. సాధారణంగా శతాబ్ది వేడుకలకు నిర్వహణ ఇంత బడ్జెట్ కావాలన్న ప్రతిపాదనలు పెట్టి ఉంటే ఆ మేరకు ప్రభుత్వ వర్గాలు విడుదల చేస్తాయి. కానీ, అధికారుల నుంచి ప్రతిపాదనలు లేకపోవడంతోనే ప్రభుత్వం కూడా పట్టనట్టు ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

అనుబంధ కాలేజీలు ముందుకు వచ్చినా...

ఏయూ పరిధిలో సుమారు 200 వరకు డిగ్రీ, మరో 60 బీఈడీ, మరో 50 వరకు లా కాలేజీలు ఉన్నాయి. ఆయా కాలేజీల్లో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుండడంతో అనుబంధ కాలేజీలకు చెందిన ప్రతినిధులు కొద్దిరోజులు కిందట వర్సిటీ ఉన్నతాధికారులను కలిశారు. తమ వంతుగా వేడుకలకు అవసరమైన నిధులను అందిస్తామని ముందుకువచ్చారు. అయితే, వర్సిటీ ఉన్నతాధికారులు అందుకు ససేమిరా అనడంతో వారంతా ఆశ్చర్యపోయారు. సాధారణంగా దాతలు, పూర్వ విద్యార్థులు, అనుబంధ కాలేజీల నుంచి నిధులను సమీకరించి పెద్దఎత్తున ఉత్సవాలను నిర్వహించాలని ఎవరైనా భావిస్తారు. అందుకు విరుద్ధంగా అనుబంధ కాలేజీలకు చెందిన ప్రతినిధులు ముందుకు వచ్చి సహకారాన్ని అందిస్తామని చెప్పినా..అధికారులు కాదనడంతో ఏమీ చేయలేక వారంతా వెనుతిరిగారు.

మౌన ముద్రలో ఏఏఏ

ఏయూ పూర్వ విద్యార్థి అయిన గ్రంధి మల్లికార్జున రావు నేతృత్వంలోని ఆంధ్ర యూనివర్సిటీ అలూమ్నీ అసోసియేషన్ (ఏఏఏ) గత కొన్నాళ్లుగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించింది. శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏఏఏ తొలుత భారీ ప్రణాళికలను వేసింది. దేశ, విదేశాలకు చెందిన పూర్వ విద్యార్థుల నుంచి భారీగా నిధులు సమీకరించాలని యోచించింది. అవసరమైతే శతాబ్ది వేడుకలకు గుర్తుగా ఏదైనా నిర్మాణం చేపట్టాలని భావించింది. అయితే, వర్సిటీ అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో మిన్నకున్నట్టు తెలిసింది.

ఇప్పుడెలా మరి..

శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వర్సిటీలోని అనేక విభాగాల్లో సెమినార్లు, కాన్ఫరెన్స్‌లు, ఇతర కార్యక్రమాలను నిర్వహించారు. ఒక్కో కాన్ఫరెన్స్ నిర్వహణకు కనీసం రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ప్రాథమికంగా సదరు విభాగాధిపతులు తమకు ఉన్న పరిచయాల అవసరమైనవి సమకూర్చుకున్నారు. నిర్వహణకు అయిన ఖర్చులు ఇవ్వడం లేదంటూ పలువురు విభాగాధిపతులు వాపోతున్నారు. ఇకపోతే, వేడుకల్లో భాగంగా భారీఎత్తున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు వర్సిటీ అధికారులు శ్రీకారం చుట్టారు. అయితే, నిధులు లేకపోవడంతో ఏం చేయాలో తెలియక నిర్వహణ బాధ్యత తీసుకున్నవారు తలలు పట్టుకున్నట్టు తెలిసింది. ఇప్పటికైనా ఏయూ అధికా రులు శతాబ్ది వేడుకల నిర్వహణ, ఖర్చులపై దృష్టిసారించి నిధుల సమీకరిం చుకోవడంపై దృష్టిసారిస్తే బాగుంటుందని సీనియర్ ప్రొఫెసర్లు సూచిస్తున్నారు. ఇప్పటికే ఆరు నెలలు పూర్త యిందని, మిగిలిన ఆరు నెలలైనా వేడుకలు గ్రాండ్‌గా నిర్వహించేలా చూడాలని పూర్వ విద్యార్థులు, విద్యార్థులు కోరుతున్నారు.

విద్యార్థుల ప్రాంక్ పైత్యం

భవనం పై నుంచి దూకేస్తున్నట్టు భయపెట్టిన వైనం

మద్దిలపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : యువతపై సోషల్ మీడియా మానియా ఎలా ఉంటుందో తెలియజేసే ఉదంతం ఒకటి నగరంలో శనివారం చోటు చేసుకొంది. యువత రీల్స్, ప్రాంక్ మోజులో పరిస్థితులను గమనించకుండా, పరిణామాలను అంచనా వేయకుండా చేసిన ఓ విన్యాసం అక్కడి వారికి దడ పట్టించింది. చివరకు 'ఇదంతా ఒత్తిదే' అంటూ ఆకతాయి కుర్రకారు చెప్పినా అక్కడి వారు చాలా సేపటి వరకూ నమ్మలేని పరిస్థితి నెలకొంది. వివరాలిలా ఉన్నాయి. మద్దిలపాలెంలోని చైతన్యనగర్ అరవై అడుగుల రోడ్డులో నిర్వహిస్తున్న బీష్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, సైన్స్ కళాశాల అయిదంతస్తుల భవనంపై ఇద్దరు విద్యార్థులు కిందకు దూకే ప్రయత్నం చేశారు. ఆత్మ హత్య చేసుకుంటామంటూ భయపెట్టారు. వారిద్దరినీ చూసిన అక్కడి వారు 'దూకొద్దు దూకొద్దు..' అంటూ కింద నుంచి అరవడం మొదలుపెట్టారు. ఫ్యాకల్టీ, విద్యార్థులు పెద్ద ఎత్తున గుమిగూడి వీడియోలు తీస్తూ ఒకటే హల్‌చల్ చేశారు. అంతలోనే మరో ఇద్దరు విద్యార్థులు నాలుగో అంతస్థుకు చేరుకొని ఐదో అంతస్థు పై నుంచి దూకెస్తామంటూ బెదిరిస్తున్న విద్యార్థులను రక్షిస్తున్నట్టు కలరింగ్ ఇచ్చారు. పై నుంచి దూకేస్తామని అరుస్తున్న యువకులు.. కింద నుంచి 'వద్దు వద్దు..'అంటూ అరుస్తూ ఫోన్లలో వీడియోలు తీస్తున్న విద్యార్థులతో ఆ ప్రాంతమంతా హడలిపోయింది. కొద్ది క్షణాలు అక్కడ ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కాలేదు. స్థానికులు, అటుగా వెళుతున్న వారంతా పనులు మానుకొని నిల్చొని ఏం జరుగుతుందోనని భయాందోళనలకు గురయ్యారు. అంతలో పైన ఉన్న విద్యార్థులు క్రాకర్స్ కాల్చి 'వెల్కమ్ ఫ్రెషర్స్..' అంటూ కిందకు రంగుల పేపర్లు పేల్చారు. ఇదంతా బీష్మ ఇనిస్టిట్యూట్ విద్యార్థుల ప్రాంక్ పైత్యమని తెలిసిన స్థానికులు, ప్రయాణికులు తిట్టిపోశారు. ఆత్మహత్య పేరుతో ప్రాంక్‌లేంటని మండిపడ్డారు. విద్యార్థులకు మంచి చెప్పాల్సిన ఫ్యాకల్టీ సైతం సెల్‌ఫోన్లలతో వీడియోలు తీసి హడవుడి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. పొరపాటున విద్యార్థులు పడిపోతే తల్లిదండ్రుల కడుపుకోత ఎవరు తీర్చుతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి ప్రాణాంతక, ఆకతాయి చర్యలకు పాల్పడకుండా ఇనిస్టిట్యూట్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


భవనం పైనుంచి దూకేస్తామంటూ భయపెడుతున్న విద్యార్థులు

విశాఖ-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దీపావళి రద్దీని దృష్టిలో పెట్టుకుని విశాఖ-చర్లపల్లి మధ్య ఒక ట్రిప్ (రానుపోను) ప్రత్యేక రైలు ప్రవేశపెడుతున్నట్టు అధికారులు తెలిపారు. 08541 నంబర్ గల రైలు ఈ నెల 21న సాయంత్రం 5.30కు విశాఖలో బయలుదేరి మర్నాడు ఉదయం 8 గంటలకు చర్లపల్లి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08542 నంబర్ గల రైలు 22న మధ్యాహ్నం 3.30కు చర్లపల్లిలో బయలుదేరి మర్నాడు ఉదయం 7కు విశాఖ చేరుతుంది. వీటికి 4 జనరల్ సెకండ్ క్లాసు, 11 స్లీపర్, 3 థర్డ్ ఏసీ, 2 సెకండ్ క్లాసు కమ్ లగేజీ కమ్ సిట్టింగ్ కోచ్‌లు ఉంటాయి.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సీతంపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల ఉచ్చులో పడకుండా అవగాహన పెంచుకుని, తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి విద్యార్థులకు సూచించారు. ద్వారకానగర్‌లోని ఓ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై శనివారం అవగాహన కల్పించారు. యువత ఆన్‌లైన్ గేమ్‌లు, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలన్నారు. క్రైమ్ సీఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.